తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

తెలుగు-వెలుగు
జిల్లా, మండల నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
96428 44456 | 97050 43131

ఆదివారం నవంబర్ 16 2025 | సంపుటి :03 | సంచిక :136 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల -6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# 27..30.. 95..
# విజయాన్ని మార్చేశాయ్:

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని చోట్ల ప్రత్యర్థుల మధ్య విజయం చివరి వరకూ దోబూచులాడింది.
- చాలా తక్కువ మెజార్టీతో కొంతమంది అభ్యర్థులు విజయం సాధించారు.
- మూడు స్థానాల్లో అయితే, మెజార్టీ కేవలం 100లోపే ఉండటం గమనార్హం. అవేంటో చూద్దాం..


2లో

# నీతీశ్‌ను కలిసిన చిరాగ్ పాసవాన్..
## డిప్యూటీ సీఎం పోస్టు కోసమేనా?


2లో


## కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు: నారా లోకేశ్



- ఇందులో భాగంగా 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాల' అంశంపై నిర్వహించిన చర్చలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తుందని తాను నమ్ముతున్నట్లు లోకేశ్ తెలిపారు.

2లో


## తయారీ రంగంలో పెట్టుబడులకు ముందుకురావాలి:
### రామ్మోహన్ నాయుడు


2లో

## ఉత్తరాంధ్రకు మరో ఎయిర్‌పోర్టు..
## సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ


మిగతాది 2లో

# జూబ్లీహిల్స్ విజయం..
## తెలంగాణ నేతలను అభినందించిన రాహుల్ గాంధీ



దిల్లీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన తెలంగాణ నేతలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం దిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కష్టపడిన నాయకులను అభినందించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విజయం గురించి రాష్ట్ర నేతలు రాహుల్‌కు వివరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో విన్ గ్రూప్ సీఈవో భేటీ.. రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తి

దిల్లీ: దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి చూపింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ తెలిపింది. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రావాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.



## హరీశ్‌రావు BRSలో ఉంటూ పార్టీని మోసం చేశారు: కవిత


2లో

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం: కేటీఆర్


2లో

## ఏపీ మద్యం కేసు..
### అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు



- ఈ కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ చోక్రా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం.

2లో

## నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా.. వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దు: సజ్జనార్



హైదరాబాద్: తన పేరుతో సైబర్ నేరగాళ్లు నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపదలో ఉన్నానని.. డబ్బులు పంపాలని మోసపూరిత మెసేజ్‌లు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఓ స్నేహితుడు నిజమని నమ్మి రూ.20 వేలు పంపి మోసపోయారని చెప్పారు. డబ్బులు పంపాలని వచ్చే మెసేజ్‌లను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద లింక్‌లు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ వస్తే బ్లాక్ చేయాలని సూచించారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్ లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్


2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 16 2025

# సంపాదకీయం

## నెహ్రూతో జరగని ఓ మాటా మంతీ

అమెరికన్ యువ రాజకీయవేత్త ఒకరు ఇటీవల జవాహర్‌లాల్ నెహ్రూ పేరును, ఆయన మాటలను స్ఫూర్తిదాయకంగా ప్రస్తావించారు. దశాబ్దాల క్రితం నెహ్రూ గురించి మరో యువ అమెరికన్ భావాలు, అభిప్రాయాలు జ్ఞాపకం చేసుకోవడం సందర్భోచితమే కాకుండా ఉపయోగకరంగానూ ఉంటుంది.

అమెరికన్ యువ రాజకీయవేత్త ఒకరు ఇటీవల జవాహర్‌లాల్ నెహ్రూ పేరును, ఆయన మాటలను స్ఫూర్తిదాయకంగా ప్రస్తావించారు. దశాబ్దాల క్రితం నెహ్రూ గురించి మరో యువ అమెరికన్ భావాలు, అభిప్రాయాలు జ్ఞాపకం చేసుకోవడం సందర్భోచితమే కాకుండా ఉపయోగకరంగానూ ఉంటుంది. ఈ యువ అమెరికన్ డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్. 1950వ దశకం తొలినాళ్లలో డాక్టోరల్ విద్యార్థిగా గాంధీ, భారత స్వాతంత్ర్యోద్యమం గురించిన పుస్తకాలను కింగ్ ఆబగా చదివారు. ఈ అధ్యయనాల సందర్భంగా గాంధీ సహచరుడు, ఆయన వారసుడు జవహర్‌లాల్ నెహ్రూ మానవీయ వ్యక్తిత్వం, మేధా ఔన్నత్యం ఆయనకు పరిచయమయ్యాయి. నెహ్రూ ఆత్మకథ, ఇతర పుస్తకాలు కూడా కింగ్ చదివారు. 1958 నవంబర్‌లో, మూడుపదుల వయసు కూడా లేని కింగ్ కొత్తగా ప్రచురితమైన తన పుస్తకం '%హ్‌ాతీఱఎవ ఎశీఖ్షుతీఠ ఖీతీవవసశీఎ%' ప్రతి నొకదాన్ని భారత ప్రధానమంత్రికి పంపించారు. అమెరికా పౌర హక్కుల ఉద్యమంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన 'మోంట్ గోమెరీ బస్ బాయ్‌కాట్' సంఘటన పూర్వాపరాల గురించి కింగ్ పుస్తకం విపులంగా వివరించింది. నెహ్రూకు పంపిన ప్రతిపై కింగ్ ఇలా రాశారు: 'విముక్తి ఉద్యమాల పట్ల మీ శ్రద్ధాసక్తులకు, అణగారిన ప్రజల పట్ల మీ మానవతావాద దృక్పథానికి, భారతదేశ స్వాతంత్ర్యానికి మీరు చేసిన మహోన్నత పోరాటం ద్వారా నాకూ, మోంట్ గోమెరేలోని యాభై వేలమంది నీగ్రోలకు మీరు ఇచ్చిన స్ఫూర్తికి కృతజ్ఞతగా'. కింగ్ సహృదయతకు నెహ్రూ వెన్వెంటనే ప్రతిస్పందించారు.

కింగ్‌కు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు: 'అమెరికాలో జాతి వివక్షను రూపుమాపేందుకు మీరు చేస్తున్న కృషి నాకు చాలాకాలం నుంచీ ఆసక్తిదాయకంగా ఉన్నది. ముఖ్యంగా మీరు మీ ఉద్యమాన్ని నిర్వహిస్తోన్న పద్ధతి నాకు మరింత ఉత్సుకత కలిగిస్తోంది. మీ కృషిపై మరింత మెరుగైన అవగాహనకు రావడానికి మీ పుస్తకం నాకు తోడ్పడుతుందనడంలో సందేహం లేదు. మీరు త్వరలో భారత్ పర్యటనకు రానున్నారని తెలిసింది. న్యూఢిల్లీలో మిమ్మలను కలుసుకునేందుకు నేను సదా ఎదురుచూస్తుంటాను.' కాకా కలేల్కర్, రాజకుమారి అమృత్ కౌర్ మొదలైన గాంధీజీ సహచరుల ఆహ్వానం మేరకు భారత్‌లో కింగ్ పర్యటించారు. తన సతీమణి కోరెట్టాతో పాటు 1959 ఫిబ్రవరి 10న ఆయన న్యూఢిల్లీకి వచ్చారు.

విమానాశ్రయంలో దిగగానే తనను కలవవచ్చిన విలేఖర్లకు ఆయన ముందుగా సిద్ధం చేసుకున్న ఒక ప్రకటనను చదివి విన్పించారు: 'స్నేహితుల్లారా, చాలాకాలంగా మీ మహోన్నత ప్రియధాత్రిని సందర్శించేందుకు ఎదురుచూస్తున్నాను. ఇతర దేశాలకు నేను ఒక పర్యాటకుడిగా మాత్రమే వెళతాను. అయితే భారత్‌కు మాత్రం ఒక యాత్రికుడిగా వచ్చాను. ఎందుకంటే భారత్ అంటే నాకు గాంధీ భూమి. ఆయన సార్వకాలిక మహాత్ముడు. నాకు భారత్ అంటే పండిట్ నెహ్రూ కూడా. ఆయన రాజనీతిజ్ఞత, మేధా వ్యక్తిత్వం ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతి పొందుతున్నాయి'. ఫిబ్రవరి 13న తీన్‌మూర్తి భవన్‌లో విందుకు కింగ్‌ను నెహ్రూ ఆహ్వానించారు. బోస్టన్ విశ్వవిద్యాలయంలో కింగ్ పేపర్స్‌ను నేను అధ్యయనం చేస్తుండగా టైప్ చేసిన ఒక డాక్యుమెంట్ నా దృష్టికి వచ్చింది. నెహ్రూతో భేటీలో కింగ్ ప్రస్తావించదలుచుకున్న విషయాల వివరాలు అందులో ఉన్నాయి. ఇవీ ఆ అంశాలు: (1) దేశీయ సమస్యలకు మాత్రమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలలోనూ అహింసాయుతమైన సామాజిక పరివర్తనకు దోహదం చేసే గాంధేయ సూత్రాల ప్రస్తుత ప్రాధాన్యం, ప్రాసంగికత ఏమిటి?బీ (2) భారత ప్రజల సంక్షేమాన్ని ఇతోధికం చేసేందుకు ప్రస్తుతం జరుగుతున్న కృషిలో గాంధేయ పద్ధతుల ప్రాముఖ్యత, సామాజిక ప్రయోజనమేమిటి? గాంధేయ పద్ధతులలో ఎటువంటి మార్పులు అవసరం? దేశ రక్షణ, పారిశ్రామికీకరణతో అవి ఘర్షిస్తున్నాయా? (3) ప్రజాస్వామ్యాన్ని ప్రజలు తిరస్కరించనవసరం లేకుండా ఒక ప్రజాస్వామ్య దేశం తన ప్రజల శ్రేయస్సును వేగవంతంగా సాధించగలదా? ప్రజా సంక్షేమ సాధనలో చైనా లేదా భారత్ మార్గాలలో ఏది ఆదర్శవంతమైనది? ఆఫ్రికా ఏ మార్గంలో ముందుకు సాగాలి?బీ (4) భారత ప్రజలు, అమెరికాలోని నల్లజాతి ప్రజల మధ్య స్నేహ సంబంధాలను మరింతగా దృఢతరం చేయడమెలా? వంటివి.

జ్ఞాపకానికి రాసుకున్న ఆ పత్రంపై కింగ్ సంతకం లేదు. అయితే అది తప్పకుండా ఆయన రాసుకున్నదే అయివుంటుంది. విందులో అతిథులు చాలామంది ఉండడం వల్ల నెహ్రూ%–%కింగ్ మధ్య వ్యక్తిగత భేటీకి ఆస్కారం లేకపోయింది. కింగ్ దంపతులు మూడు వారాల పాటు దేశవ్యాప్తంగా పర్యటించారు. కలకత్తా, పట్నా, మద్రాసు, బొంబాయి ప్రాంతాలను సందర్శించి విద్యావేత్తలు, ప్రజాహిత క్రియాశీలురు, గాంధేయవాదులతో సంభాషణలు జరిపారు. సబర్మతి, సేవాగ్రామ్ ఆశ్రమాలను సందర్శించి, గాంధీ స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. కింగ్ దంపతులు ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాత 'గాంధీ పీస్ ఫౌండేషన్' చైర్మన్ జి.రామచంద్రన్ వారి గౌరవార్థం విందు ఇచ్చారు. ఆ విందుకు ప్రధాని నెహ్రూను కూడా ఆహ్వానించారు. అయితే ఆ రోజున తాను రాజధానిలో ఉండలేక పోతున్నందుకు విచారం వ్యక్తం చేస్తూ శ్వేత, నల్లజాతి ప్రజల మధ్య సామరస్యానికి డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్ ప్రశస్త కృషికి గాను ఆయనను అభినందించేందుకు ఆరాటపడుతున్నానని, కింగ్ దంపతులను కలుసుకోవడం తనకు అమిత ఆనందాన్నిస్తున్నదని రామచంద్రన్‌కు రాసిన లేఖలో నెహ్రూ పేర్కొన్నారు. అమెరికాకు తిరిగివెళ్లిన తరువాత మార్టిన్ లూథర్‌కింగ్‌ను విశేష ప్రజాదరణ ఉన్న కెనడియన్ టీవీ కార్యక్రమం 'ఫ్రంట్ పేజ్ ఛాలెంజ్'లో ఇంటర్వ్యూ చేశారు. 'గాంధీకి మీరు ఏ విధంగా రుణపడి ఉన్నారని' ప్రశ్నించగా 'భారతీయ

## 27..30.. 95.. విజయాన్ని మార్చేశాయ్:

మొదటి పేజీ తరువాయి

**ఒకే ఒక్క సీటు.. అదీనూ 30 ఓట్ల తేడాతో..**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక్క సీటు సాధించి.. బహుజన్ సమాజ్ పార్టీ ఖాతా తెరిచింది. ఆ గెలుపు కూడా కేవలం 30 ఓట్ల తేడాతో దక్కడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఎన్నికల్లో 243 సీట్లకు గాను 192 స్థానాల్లో మాయావతి పార్టీ బరిలోకి దిగింది. ఒకేఒక్క సీటు మాత్రమే ఈ పార్టీ దక్కించుకోగలిగింది. ఆ పార్టీకి చెందిన సతీశ్ కుమార్ యాదవ్ రామ్‌గఢ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. కౌంటింగ్‌లో ఆద్యంతం ఉత్కంఠ నెలకింది. అర్ధరాత్రి తర్వాత వెలువడిన ఫలితాల్లో సతీశ్ అతి తక్కువ మెజార్టీతో విజేతగా నిలిచారు. ఈ ఎన్నికల్లో ఆయనకు 72,689 ఓట్లు రాగా.. సమీప భాజపా అభ్యర్థి అశోక్‌కుమార్ సింగ్‌కు 72,659 ఓట్లు దక్కాయి.

**27 ఓట్ల తేడాతో..**

భోజ్‌పుర్ జిల్లాలోని సందేశ్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ, ఆర్జేడీ అభ్యర్థుల మధ్య విజయం చాలాసేపటివరకు ఊగిసలాడింది. చివరకు జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా తన సమీప ఆర్జేడీ ప్రత్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల తేడాతో గెలుపొందారు.

**తక్కువ ఓట్ల తేడాతో మరిన్ని విజయాలు**

అర్రాలోని అగియాన్ ప్రాంతంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌కు చెందిన శివప్రకాష్ రంజన్, భాజపా అభ్యర్థి మహేష్ పాస్వాన్ చేతిలో 95 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

నబీనగర్ అసెంబ్లీ స్థానంలో జేడీయూ పార్టీకి చెందిన చేతన్ ఆనంద్, ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్‌కుమార్ సింగ్‌ను 112 ఓట్ల తేడాతో ఓడించారు.

భాజపా ప్రత్యర్థి పవన్‌కుమార్ జైస్వాల్ ఓడించి ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ ఢాకా స్థానాన్ని సొంతం చేసుకున్నారు. వీరి మధ్య వ్యత్యాసం 178 ఓట్లు మాత్రమే.

ఫోర్బస్‌గంజ్ అసెంబ్లీ నుంచి భాజపా తరపున బరిలోకి దిగిన విద్యాసాగర్ ఓటమి పాలయ్యారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిశ్వాన్ 221 ఓట్లతో విజయం సాధించారు.

## గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు కేంద్ర బిందువుగా ఏపీ: మంత్రి గొట్టిపాటి



విశాఖ: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024 గేమ్ ఛేంజర్‌గా నిలవనుందని పేర్కొన్నారు. దీని ద్వారా రికార్డుస్థాయిలో పెట్టుబడులు వస్తాయన్నారు. రూ.5,22,471 కోట్ల పెట్టుబడుల వల్ల 2,67,239 ఉద్యోగాల కల్పన జరగనుందని చెప్పారు. దిగ్గజ సంస్థల చూపు రాష్ట్రం వైపు ఉందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ కేంద్ర బిందువుగా మారుతుందని పేర్కొన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. విశాఖ సీఐఐ సదస్సు వేదికగా పునరుత్పాదక విద్యుత్ రంగలో 48 ఎంవోయూలు చేసుకుంటున్నట్లు తెలిపారు.

## ఉత్తరాంధ్రకు మరో ఎయిర్‌పోర్టు.. సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: ఉత్తరాంధ్రకు మరో ఎయిర్ పోర్టు రానుంది. శ్రీకాకుళంలో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య ఈమేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో అధికారులు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్టు రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి కనెక్టివిటీ పెరుగుతుందని, పర్యాటక రంగానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోందని మౌలిక వసతులు, రెగ్యులేటరీ అనుమతులపై ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కలిసి పనిచేయనున్నాయని వెల్లడించారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో తమ కార్యకర్తపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. రహమత్‌నగర్‌లో తమ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోందని విమర్శించారు. తాము కూడా అనేక ఎన్నికల్లో గెలిచామని.. కానీ ఇలా దాడులు చేయలేదన్నారు.

"విజయ గర్వంతోనే కాంగ్రెస్ వాళ్లు శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. దాడికి హస్తం పార్టీ పూర్తిగా బాధ్యత వహించాలి. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో గెలిచారు. కాంగ్రెస్ గూండాయిజం కొనసాగితే ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

రహమత్ నగర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## హరీశ్‌రావు BRSలో ఉంటూ పార్టీని మోసం చేశారు: కవిత

మొదటి పేజీ తరువాయి

మెదక్: మోసం చేయడం హరీశ్‌రావు నైజమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత రాష్ట్ర సమితిలో ఒకరిపై ఒకరు బాణాలు వేసుకోవడంతోనే సరిపోతోందన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా సామాజిక మాధ్యమాలు బంద్ చేసి బయటకు రావాలని హితవు పలికారు. "భారత రాష్ట్ర సమితి ఓడిపోగానే ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావు నైజం. ఆయన గురించి గట్టిగా మాట్లాడితే నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకు కృష్ణార్జునులని ట్వీట్ చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడంలేదు. 15 మంది ఇండిపెండెట్లు నా దగ్గరికి వచ్చి మేము ఉపసంహరించుకుంటున్నాం.. ఎవరికి మద్దతు ఇవ్వాలని అడిగారు. నాకు జూబ్లీహిల్స్ ఎన్నిక సంబంధం లేదు అని చెప్పా. తర్వాత వాళ్లు హరీశ్‌రావు దగ్గరికి వెళ్లారు. ఆయన కూడా ఇదే సమాధానం చెప్పారట. మీ ఇష్టం.. ఎవరికైనా మద్దతు ఇచ్చుకోండి అన్నారట. నేను భారత రాష్ట్ర సమితిలో లేను కాబట్టి ఉపఎన్నికకు దూరంగా ఉన్నాను. కానీ హరీశ్‌రావు ఆ పార్టీలో ఉంటూ మోసం చేశారు. గ్రూప్–1 ఉద్యోగాల్లో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. ఉద్యోగాల కల్పనలో విఫలమైంది. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎంకు సంబంధాలు ఉన్నాయి. సోషల్ మీడియాలో మాత్రమే భారత రాష్ట్ర సమితి ఉంది.. అందుకే జూబ్లీహిల్స్‌లో ఓడిపోయింది. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డికి.. ఇప్పుడు రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి. ఆ పార్టీ నేతలు ఆస్తులు పెంచుకున్నారు... కేడర్‌ను పెంచుకోలేదు. పద్మా దేవేందర్ రెడ్డి 2009లో ఎక్కడున్నారు. రెండు చేతులతో కేసీఆర్ మీద దుమ్మెత్తి పోసి పార్టీ వదిలిపెట్టి వెళ్లారు. ఉద్యమం రాగానే మళ్లీ తిరిగి వచ్చారు. కేసిఆర్ మీద దుమ్మెత్తి పోసిన పద్మా దేవేందర్‌రెడ్డికి హరీశ్ రావు ఎలా సపోర్ట్ చేస్తారు?" అని కవిత ప్రశ్నించారు.

## నీతీశ్‌ను కలిసిన చిరాగ్ పాసవాన్..

మొదటి పేజీ తరువాయి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. బిహార్‌లో వరుసగా ఐదోసారి నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని కూటమి విజయం సాధించడంతో కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ సీఎం నీతీశ్ కుమార్ నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన ఫొటోలను పాసవాన్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. సీఎం కుర్చీపై ఊహాగానాలు కొనసాగుతున్న వేళ ఆయన నీతీశ్‌ను కలవడం బిహార్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

బిహార్ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు నీతీశ్ కుమార్ నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేసినట్లు చిరాగ్ పాసవాన్ పేర్కొన్నప్పటికీ.. ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి పక్షమైన ఎల్‌జేపీ (రాం విలాస్) బలమైన ప్రదర్శన చేయడంతో పాసవాన్ ఉప ముఖ్యమంత్రి పదవిపై దృష్టి సారిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గురించి చర్చించడానికే ఆయన నీతీశ్‌ను కలిసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

ఒకటి నుంచి.. 19 స్థానాలకు చిరాగ్ బిహార్‌లో రెండు దశల్లో జరిగిన ఎన్నికలకు శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. 245 సీట్లకు గాను 202 సీట్లను సొంతం చేసుకుంది. బిహార్ శాసనసభ ఎన్నికల్లో అయిదేళ్ల కిందట ఒకేఒక్క స్థానానికే పరిమితమైన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ – రామ్ విలాస్) తాజా ఫలితాల్లో 19 స్థానాల్లో విజయంతో సత్తా చాటింది. ఈ విజయంలో పార్టీ అధినేత చిరాగ్ పాస్వాన్ కీలకపాత్ర పోషించారు.

# సీఐఐ సదస్సులో

## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో ఇప్పటి వరకూ రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. మొత్తంగా గడిచిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు చెప్పారు. శ్రీసిటీలో మరికొన్ని యూనిట్లను చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఇక్కడ 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చంద్రబాబు తెలిపారు."ఒక ప్రణాళికతో శ్రీసిటీని ఏర్పాటు చేశాం. అభివృద్ధికి ఇది చక్కటి ఉదాహరణగా నిలిచింది. శ్రీసిటీ నుంచే డైకిన్, ఇసుజూ, క్యాడ్బరీ.. ప్రపంచానికి ఉత్పత్తులు అందిస్తున్నాయి. వివిధ దేశాల పరిశ్రమలు శ్రీసిటీ పారిశ్రామిక టౌన్‌షిప్‌నకు రావాలి. త్వరలోనే శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. 50 దేశాలకు చెందిన కంపెనీలు ఇక్కడి నుంచే పనిచేస్తాయి. త్వరలోనే 1.5 లక్షల ఉద్యోగాలతో శ్రీసిటి అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. 2028 నాటికి దీనిని ఉత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు భారీ ప్రణాళికలు వేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## తయారీ రంగంలో పెట్టుబడులకు ముందుకురావాలి:

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: ప్రయాణికులకు విమానాల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఫ్లైబ్రరీ పేరిట పుస్తకాలు అందిస్తున్నామని, ఉడాన్ కేఫ్‌ల ద్వారా తక్కువ ధరకే ఆహారం అందిస్తున్నామని చెప్పారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తయారీరంగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా తయారీరంగానికి ఎకో సిస్టమ్ అభివృద్ధి చేశామన్నారు. భవిష్యత్‌లో డ్రోన్‌ల వినియోగం భారీగా పెరగబోతోందని చెప్పారు. తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖలో రెండో రోజు సీఐఐ సదస్సు జరుగుతోంది. ఇందులో భాగంగా 'ఏఐ–భవిష్యత్తులో ఉద్యోగాల' అంశంపై నిర్వహించిన చర్చలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తుందని తాను నమ్ముతున్నట్లు లోకేశ్ తెలిపారు.

"ఏఐని అందిపుచ్చుకోవడానికి ఏపీ మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం, పునఃఊహించడం ద్వారా ముందుకెళ్తున్నాం. మేం నైపుణ్యం అనే ప్లాట్‌ఫామ్‌ని రూపొందించాం. కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు.. మానవత్వాన్ని తీర్చిదిద్దుతుంది" "ఐటీ రంగం వల్లే పారిశ్రామిక వేత్తలు అభివృద్ధి సాధిస్తారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో వ్యాపారవేత్తలు పురోగతి సాధిస్తున్నారు. నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యాపారవేత్త రూ.లక్ష సంపాదించేలా ప్రయత్నిస్తున్నాం. నెలకు రూ.5 లక్షలు సంపాదిస్తుంటే.. దాన్ని రూ.25 లక్షలకు అభివృద్ధి చేసేలా పనిచేస్తున్నాం. ఇలా చేసినప్పుడే 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీకి చేరుకుంటాం. ఇక్కడ ఉన్న వ్యాపారవేత్తలతో పనిచేసేందుకు ప్రభుత్వం ఉత్సాహంగా ఉంది. నిర్మాణాత్మక సంస్కరణలు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం" అని నారా లోకేశ్ అన్నారు.

## ఏపీ మద్యం కేసు..

### అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: ఏపీ మద్యం కేసులో ఏ 49 అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి మద్యం ముడుపులను సిండికేట్ సభ్యులకు బదిలీ చేయడంలో అనిల్‌చోక్రా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ చోక్రా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. అదానీ డిస్టిలరీస్ నుంచి రూ.18 కోట్లు, లీలా డిస్టిలరీస్ నుంచి రూ.20 కోట్లు, స్పై ఆగ్రో నుంచి రూ.39 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ మూడు సంస్థల నుంచి వసూలు చేసిన రూ.77 కోట్ల మొత్తాన్ని 4 షెల్ కంపెనీలకు బదిలీ చేసినట్లు అనిల్‌చోక్రా అంగీకరించినట్లు సమాచారం. అక్కడి నుంచి ఆ మొత్తాన్ని మరో 32 షెల్ కంపెనీలకు మళ్లించారు.

షెల్ కంపెనీల్లో అక్రమ లావాదేవీలను గుర్తించేందుకు సిట్ అధికారులు ముంబయిలో పలుమార్లు దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 10 నుంచి నవంబర్ 10 వరకు దర్యాప్తు కొనసాగింది. దర్యాప్తులో 25 షెల్ కంపెనీలను చిరునామాలతో సహా గుర్తించారు. మద్యం కేసు నగదును అనిల్‌చోక్రా బులియన్ మార్కెట్‌లోకి చేర్చినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. షెల్ కంపెనీలు, లీలా డిస్టిలరీస్‌కు జారీ చేసిన ఇన్వాయిస్‌లు, ఈ–వే బిల్లులను సీజ్ చేశారు. రూ.221 కోట్ల నకిలీ ఇన్వాయిస్‌లను జారీ చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. మొత్తం 36 షెల్ కంపెనీల్లో 20 ఇన్‌యాక్టివ్‌గా ఉండటంతో జీఎస్టీ అధికారులు వాటిని రద్దు చేశారు. ఆర్థిక అవసరాలు ఉన్నవారిని గుర్తించి, వారి పేరుమీద షెల్ కంపెనీలు తెరిచి అనిల్‌చోక్రా నిర్వహిస్తున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.

ఈ నెల 21 వరకు రిమాండ్

వివిధ కోణాల్లో అనిల్ చోక్రాను ప్రశ్నించిన అనంతరం సిట్ అధికారులు అతడిని కోర్టు ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 21 వరకు రిమాండ్ విధించింది. అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించాలని ఆదేశించింది.

## ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: దేశ వ్యాప్తంగా పలు సినిమాలు, ఓటీటీ కంటెంట్లను పైరసీ చేస్తున్న ఐ–బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి కి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఓ ఫ్లాట్‌లో ఉండగా రవిని.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇవాళ నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. సినిమాలు పైరసీ చేసి ఇమ్మడి రవి రూ.కోట్లు సంపాదించిన విషయం తెలిసిందే.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీకి చెందిన బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యుల నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని బ్రహ్మానంద రెడ్డినీ అభినందించి ఆశీర్వదించారు. వారి ఆహ్వానాని మన్నించి గృహప్రవేశ వేడుకకు విచ్చేసినందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు.

# కూకట్పల్లిలో మాలిక్ కియా సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన బండి రమేష్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని మాలిక్ కియా సర్వీస్ సెంటర్, కియా క్లావీస్ ఇవి వాహనాన్ని టీపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కరణ్ మాలిక్ డైరెక్టర్, శివ చౌదరి, హేమన్, యాకుబ్ రెడ్డి, మహేష్ బాబు, శ్రీవాని, రాజు రెడ్డి , సుదర్శన్ ,రమణ, వరుణ్ పాల్గొన్నారు.

# మూసాపేటలోని ప్రగతి నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

## - ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్, ప్రగతినగర్ లో తూము మనోజ్ కుమార్ పటేల్, పావని దంపతులు తమ నివాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దంపతుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గురుస్వామి పాల్గొని స్వామివారి దివ్య దర్శనం గావించి భజన కార్యక్రమంలో భక్తులతో కలిసి అయ్యప్ప నామస్మరణ చేశారు.అయ్యప్ప స్వామి భక్తిలోనున్న ఆధ్యాత్మికత, నియమ నిష్టలు సమాజానికి సానుకూల దిశగా మార్గదర్శకం అవుతాయని భక్తులు భక్తిపరవశంతో నిర్వహించిన ఈ పవిత్ర పడి పూజ కార్యక్రమాన్ని వారి అదృష్టం అని రాజేశ్వరరావు గురుస్వామి అభినందించారు.ఈ పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని, స్వామివారి నామస్మరణతో ప్రాంతం అంతా ఆధ్యాత్మికోత్సాహాన్ని నింపారు.

# వివేకానందనగర్ భాష్యం స్కూల్‌లో ఇంట్రా జోన్స్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం..



## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వి.వి.నగర్ లో గల భాష్యం స్కూల్‌లో నిర్వహించిన ఇంట్రా జోన్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వి.వి.నగర్, బోయిగూడ, బికనెర్లు, జి.వి.హెచ్.ఎస్, ఎన్.టి.ఆర్. నగర్, దుర్గానగర్ భాష్యం శాఖల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.
కార్పొరేటర్ రోజా దేవి జోయింట్ డ్రిల్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం పెరుగుదల కోసం క్రీడల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రాంత స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ములకలపల్లి లో ఎమ్మెల్యే జారే గారి సుడిగాలి పర్యటన

- 3.25 కోట్ల లతో వసతి గృహం కు శంకుస్థాపన
- మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- 18 లబ్ధిదారులకు 5.50 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుక





**15 10 25 ములకలపల్లి**
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు ములకలపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు ములకలపల్లి మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో 3కోట్ల 25 లక్షల రూపాయలతో మంజూరైన గిరిజన బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేశారు మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతు వేదికలో 18 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి జన్మదిన సందర్భంగా రైతు వేదిక లో కేకు కత్తిరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా రాజులు చేసే విధంగా కృషి చేస్తుందని అన్నారు కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ గారు భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి గారు మండల కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదలకు చేయూత ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి...

## - పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ కి చెందిన మదపతి దివ్యకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, అనిల్ కావూరి, జిల్లా గణేష్, ఎల్లం నాయుడు, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోకప్ ఆసియా-పసిఫిక్ 2025లో విజయం సాధించిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు

» లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు సాధించిన విజయం దేశంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది
» ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**
అబిడ్స్‌లో ఉన్న లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు అబుదాబిలో జరిగిన ప్రతిష్ఠాత్మక రోబోకప్ ఆసియా%–%పసిఫిక్ 2025 పోటీలలో గొప్ప విజయాన్ని సాధించి మన దేశ ప్రతిభను మరింత ఇనుమడింప చేశారని అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ తెలిపారు . ఈ అంతర్జాతీయ పోటీలలో వివిధ దేశాల నుండి వచ్చిన జట్లు రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తమ వినూత్న సామర్థ్యాలను ప్రదర్శించారని ఈ సందర్భంగా బ్రదర్ ఆంటోనీ తెలిపారు. తమ పాఠశాల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ బృందం సాధించిన విజయాలు: ఇన్ఫ్లుయెన్సర్ అవార్డ్ విభాగంలో మొదటి స్థానం, బెస్ట్ లెర్నింగ్ జర్నల్ (టీమ్ డిస్క్రిప్షన్ పేపర్) విభాగంలో మొదటి స్థానం. సూపర్ టీం చాలెంజ్‌లో రెండవ స్థానం. రోబోకప్ ఆసియా%–%పసిఫిక్ 2025 ప్రధాన ఈవెంట్‌లో మూడవ స్థానం.
ఈ అద్భుత విజయాలు వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, అంకితభావాన్ని సూచిస్తున్నాయని ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు మాస్టర్ అహ్మద్ ఒమర్, మాస్టర్ మొహమ్మద్ అర్సలాన్, మాస్టర్ మొహమ్మద్ రయ్యాన్ ఖాన్ మరియు మాస్టర్ అబ్దుల్ రాఫే పోటీల్లో తమ అత్యుత్తమ ప్రతిభను, జట్టు సహకారాన్ని ప్రదర్శించారు. తమ వినూత్న రోబోటిక్ పరిష్కారాలు, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు మరియు ప్రజెంటేషన్ ద్వారా న్యాయ నిర్ణేతలను ఇతర పోటీదారులను ఆకట్టుకున్నారు.
విద్యార్థుల విజయానికి వారి ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందనీ ఈ సందర్భంగా బ్రదర్ ఆంటోనీ గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రేవ్. బ్రో. ఆంథోనీ నాయకత్వంలో విద్యార్థులు నిరంతరం ప్రోత్సాహం, మద్దతు పొందుతూవారి ప్రతిభను మరింత మెరుగు పరుచుకున్నారు. ఈ విజయం మన దేశంలోని పాఠశాలల విద్యార్థులకు ప్రేరణ, మరియు ప్రోత్సాహాన్నీ అందించగలదని ఆశిస్తున్నట్లు బ్రదర్ ఆంటోనీ తెలిపారు.

# చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు



**తెలుగు వెలుగు/చీఫ్ బ్యూరో, నవంబర్ 15**
బాలల దినోత్సవం సందర్భంగా విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయంగా, జాతీయంగా అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుబంధ సంస్థ అయిన చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ మేరకు నాయిస్ మేకర్స్ ఈవెంట్స్ సంస్థ సహకారంతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేతలు డా. పావని, డా. సరయు దేవభక్తుని చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కిన విద్యార్థిని విద్యార్థులు డెహ్రాడూన్‌లోని ఆసియన్ ఓపెన్ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ ట్రోఫీ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మిష్కా అగర్వాల్ కు "ది గ్లైడింగ్ గ్లోరీ అవార్డు" ను, సిబిఎస్ఈ క్లస్టర్ గోల్డ్ మెడలిస్ట్‌గా అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ విజయానికి, జాతీయ టాప్ 5 అథ్లెట్లలో స్థానం సంపాదించినందుకు బర్ధవల్ శివ శంకర్ కు "ది స్ప్రింటింగ్ స్టార్ అవార్డు" ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి డిజైన్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్)లో మొదటి స్థానాన్ని పొందిన అదితి సోమ కు "ది విజనరీ డిజైనర్ అవార్డు" ను, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో భరతనాట్యంలో నైపుణ్యం ప్రదర్శించిన కీర్తన రెడ్డి మడమడకల కు "కల్చరల్ హార్మనీ అవార్డు" ను, అంతర్జాతీయ పాఠ్యాంశాల యొక్క పదవ తరగతి బోర్డు పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో ఏ స్టార్ సాధించినందుకు ఆరుషి ముదిగొండ కు "ది అకడమిక్ ఎక్సలెన్స్" అవార్డు ను మరియు సర్టిఫికెట్ లను హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ, వేణుగోపాల్ విజేతలను అభినందించి మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థుల ఆనందకరమైన సారాన్ని క్రీడా, సంగీతం, సృజనాత్మకత ను పెంపొందిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న సృజన శక్తి, పరిశోధనలు రేపటి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్ రంగాలలో రాణించడాన్ని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ ఐఎస్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, రెసిడెన్సియల్ హెడ్ రాజేందర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, అడ్మిన్ హెడ్ వినోద రంజన్ తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి పుట్టిన రోజు సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ శానిటరీ వర్కర్ కీ రగ్గులు పంపిణి చేసిన తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలొ మొగాళ్లపు చెన్నకేశవ రావు, మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు , జేష్ఠ సత్యనారాయణ చౌదరి, జల్లిపల్లి దేవరాజు, సత్యవరపు బాల గంగధర్, బాణాలు నారాయణ, నార్లపాటి రాజశేఖర్, సీతారాం మరియు 55 మంది వర్కర్, సిబ్బంది పాల్గొన్నారు

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి...

## - 50,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది అందచేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ కి చెందిన బొడ్డల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 50వేల రూపాయలు మంజూరయ్యాయి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ చేతులమీదుగా శనివారం రోజున కూకట్పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, తూము సంతోష్, తోటరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల కొరకు మరో వర్గీకరణ చేపట్టాలి

- బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాలను ఆదుకోవాలి
-కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 15:** 113 కులాలుగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశ పెట్టడం అభినందనీయమని,ఈ తరుణంలో బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల కొరకు తీవ్ర అన్యాయం జరుగుతున్నందున మరో వర్గీకరణ అవసరం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ పేర్కొన్నారు. బీసీలలో ఎంతో కొంత ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన కులాలే ఎక్కువ లబ్ధి పొందుతున్నారని, అట్టడుగున ఉన్న కొన్ని బీసీ కులాలకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదనే చర్చ నడుస్తుందన్నారు. మున్నూరు కాపు, యాదవ, గౌడ, ముదిరాజ్ వంటి సామాజిక వర్గాలు కొంతమేర అభివృద్ధి చెందినప్పటికీ బీసీ రిజర్వేషన్ల ఫలాలు వారే పొందుతున్నట్లు ఇతర బీసీ కులాలు భావిస్తున్నాయన్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, గంగాపుత్ర, మేర, ఆరెకటిక లాంటి కులాలకు రిజర్వేషన్ల లబ్ధి చేకూరడం లేదన్నారు. అందువల్ల బీసీలలో ఉన్న ఏ,బి,సి,డి,ఈ గ్రూపులను తిరిగి వర్గీకరించాలని ఎటువంటి రిజర్వేషన్ల లబ్ధి పొందని వారికి రిజర్వేషన్లు పొందే గ్రూపులలో చేర్చాలని ఆయన పేర్కొన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న కొన్ని కులాలకి ఎక్కువ అవకాశాలు దక్కడం వల్ల బీసీ రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు. ఇంతవరకు కొన్ని కులాలు శాసనసభ మెట్లు కూడా ఎక్కలేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను శాస్త్రీయంగా అమలు చేసి అత్యంత వెనుకబడిన కులాల రిజర్వేషన్ల ఫలాలు అందేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అందుకు తగినట్టుగా ఏ,బి,సి,డి,ఈ తో పాటు మరొక వర్గీకరణ చేసి ఈ,జి గ్రూపులు ప్రవేశపెట్టి అత్యంత వెనుకబడిన కులాలను చేర్చి వారికి కొంత పర్సెంటేజీ ఇచ్చి ఆదుకోవాలని గోటికార్ కిషన్ జీ విజ్ఞప్తి చేశారు.

# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ చాంబర్ బిల్డింగ్ శంకుస్థాపన.........

**- ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబులి...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్ నవంబర్ 15**
జమ్మికుంట మార్కెట్ యార్డు నుండి విడిపోయి స్వతంత్ర మార్కెట్ యార్డ్ గా రూపొందిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చైర్మన్ ఛాంబర్ మరియు పాలకవర్గ సమావేశ భవనము లేనందున, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు చోరువతో బిల్డింగు నిర్మాణానికి ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి 79.50 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ అధ్యక్షతన ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గ భవనమునకు శంకుస్థాపన కార్యక్రమం చేయడమైనది. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషిచేసిన నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు కి, రాష్ట్ర రవాణా శాఖ బాధ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలుపునైనది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు డైరెక్టర్లు సముద్రాల కృష్ణ జనగాని శివకృష్ణ ఉరుసు తిరుపతి అక్కినపల్లి బిక్షపతి శ్రీధర్ కెత్తే విజయేందర్ చక్కిలం దయాకర్ మిల్కూరి శ్రీనివాస్ నిగ్గుల లింగయ్య కిన్నెర కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్. మాట్ల రమేష్ మౌటం కుమారస్వామి పుల్లూరి శ్రీనివాసరావు బొల్లం రాజిరెడ్డి పెండ్యాల తిరుపతిరెడ్డి విష్ణు దాసు వంశీధర్ రావు నాంపల్లి ప్రభాకర్ ప్రజాపతి గూడెపు మొగిలయ్య ఆన్ కార్ అశోక్ భాష బోయిన రమేష్ శనిగరం రమేష్ పాక చంద్రమౌళి మౌటం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# డయాబెటిక్ యోగా క్లాస్ ముగింపు కార్యక్రమం విజయవంతం.







**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో నవంబర్ 2 నుండి 15 వరకు నిర్వహించిన డయాబెటిక్ యోగా క్లాసుల ముగింపు కార్యక్రమం అస్త్రా కన్వెన్షన్ హాల్, పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కరీంనగర్ లో ఘనంగా జరిగింది.
వరల్డ్ డయాబెటిక్ అవేర్నెస్ మంత్ సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించిన ఈ యోగా తరగతుల ద్వారా ప్రజల్లో డయాబెటిస్ నియంత్రణ, ఆరోగ్యకర జీవనశైలి, వ్యాయామాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించబడింది. వందలాది మంది పాల్గొని ప్రయోజనం పొందారు.
ఈ ముగింపు కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ప్రధాన అతిథిగా హాజరై లయన్స్ క్లబ్స్ చేపట్టిన ఈ ప్రజోపయోగ కార్యక్రమాన్ని అభినంది మాట్లాడుతూ ఐపీఎస్ ట్రైనింగ్‌లో కూడా యోగా తరగతులు ఉంటాయనీ , ప్రతి రోజు ఉదయం యోగా చేస్తాం అన్నారు.
పూర్వ కాలంలో ప్రజలు శారీరకంగా ఆరోగ్యంగా ఉండేవారని, కానీ నేటి కాలంలో ఆహారపు అలవాట్లు మారడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల డయాబెటిస్, ఊబకాయం పెరుగుతున్నాయని చెప్పారు.
ప్రతి పిల్లలకి చిన్నప్పటి నుంచే యోగా శిక్షణ ఇవ్వడం చాలా అవసరం అని సూచించారు.
ఐ పి ఎం సి సి లయన్ హన్మండ్ల రాజిరెడ్డి సిపి కార్యక్రమానికి హాజరైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అస్త్రా కన్వెన్షన్ హాల్‌ను అద్భుతమైన వేదికగా వినియోగించుకునే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
లయన్స్ క్లబ్స్ ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటాయని ఆయన పేర్కొన్నారు.
డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎస్. కోదండరాం, లయన్ వి . రాధాకృష్ణారెడ్డి, లయన్ ఏనుగుర్తి రమేష్, లయన్ ఈ. సింగం రాజు, లయన్స్ నాయకులు, సభ్యులు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు ముత్యాల రమేష్ , మర్రి రాజేందర్ , పలువురు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి, భవిష్యత్తులో కూడా డయాబెటిస్ అవేర్నెస్ , ప్రీవెన్షన్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించింది.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 7 లక్షల విలువ గల,రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 3 లక్షల 48 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, నాగుల విష్ణు ప్రసాద్,పుల్కం రాజు, పీర్ మహమ్మద్,గూడూరి మధు, కొలకాని రాజు, ముప్పిడి శ్రీధర్, వస్తాద్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 15:**
ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ తవ్వకాలలో బయటపడిన దుర్గా దేవి అమ్మవారి పురాతన విగ్రహాన్ని నర్రశాలపల్లిలోని ఖాళీ స్థలంలో ప్రతిష్ఠించారు. ఈ పురాతన అష్ట భుజాల దుర్గా దేవి అమ్మవారి విగ్రహాన్ని దర్శించడానికి హిందూ ఐక్యవేదిక నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రత్యేకంగా విచ్చేసి శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. అమ్మవారికి శాశ్వతంగా స్థలాన్ని కేటాయించాలని, అలాగే ఆలయ నిర్మాణానికి ఎన్టీపీసీ యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన అన్ని వసతులు వెంటనే అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు రావికంటి వరప్రసాద్, రాకేష్, కుమార్, కంతాల సంతోష్ రెడ్డి, బుర్ర శంకర్ గౌడ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి, హర్ష, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో 'అయాన్ 2025' వరి రకం క్షేత్ర ప్రదర్శన..



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 15**
మంథని:అధిక దిగుబడిపై రైతుల హర్షం మంథని మండలం పుట్టపాక గ్రామంలో అన్నదాత ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో జీనెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారు.
గ్రామానికి చెందిన రైతు చాట్లపల్లి రాజయ్య తన ఎనిమిది ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో జీనెక్స్ కంపెనీకి చెందిన 'అయాన్ 2025' వరి రకాన్ని సాగు చేశారు. శనివారం, ఈ క్షేత్రాన్ని ఇతర రైతులతో కలిసి జీనెక్స్ ప్రతినిధులు సందర్శించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.
ఈ సందర్భంగా సాగు చేసిన రైతు చాట్లపల్లి రాజయ్య మాట్లాడుతూ.. "అయాన్ 2025 రకాన్ని సాగు చేయడం ద్వారా ఎటువంటి పురుగుమందులు వాడకుండానే చాలా మంచి దిగుబడి సాధించగలిగాను. ఇది నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.
జీనెక్స్ కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ.. తమ కంపెనీ లక్ష్యం రైతులకు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన వరి రకాలను అందించడమేనని పునరుద్ఘాటించారు.
రాబోవు వేసంగి లో జినెక్స్ సీడ్స్ వారి దొడ్డు రకాలైన రాజా, తోప్ సింగ్ రకాలకు అన్నదాతలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
ఈ క్షేత్ర ప్రదర్శనలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కొత్త వంగడంపై ఆసక్తి చూపారు.

## మంథని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి అష్టోత్తర శతనామ భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 15**
శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా కార్తీక బహుళ త్రయోదశి సరియగు తేదీ 17/11/ 25 సోమవారం ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు మహిమాన్విత మంథని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి అష్టోత్తర శతనామ (108) భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరినామ స్మరణ చేసి ఆ లక్ష్మీ నారాయణ స్వామి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు జై శ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ సృష్టి కర్త శ్రీ కొత్త శ్రీనివాస్ గారు, మరియు జై శ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ ప్రధాన నిర్వాహకులు కవి రచయిత గాయకులు ఇన్స్ట్రక్టర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారం దాతలు భక్తులు గాయనీ గాయకులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది

## ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

- మంత్రులతో మంత్రి నారా లోకేష్

**తెలుగు వెలుగు అమరావతి, నవంబర్14**
టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. "మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు." అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.

## ఎన్టిపిసిలు ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 15:**
జ్యోతి నగర్: ఎన్టిపిసి టీటీఎస్ లోని సత్యదేవ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ జూనియర్ కాలేజీ లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టిపిసి ఈడీ చందన్ కుమార్ సామంత విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు, ప్రాజెక్టులు, ప్రయోగాలు ప్రేరణగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఈ ప్రదర్శనలు ఉన్నత విద్యలో ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనలతో సమగ్ర విద్యపై ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞాన్ చంద్, ఎన్టీపీసీ అదనపు జీఎం బిజొయ్ కుమార్ సిగ్దార్, అధికారులు ప్రవీణ్, ఆశిష్, రవి, కెవిఎంకె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆక్రోశ సభకు తరలి వెళ్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి భూపాలపల్లి అక్టోబర్ 15**
42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ రోజు కామారెడ్డిలో జరిగే బీసీ ఆక్రోశ సభకు తరలిన వెళ్తున్న భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ & ధర్మసమాజ్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్ , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు క్యాతం మహేందర్ మాట్లాడుతూ.... గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు.



రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది.ఈ సభకు తరలిన వెళ్తున్న నాయకులు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, పుల్ల అశోక్, శీలపాక నాగరాజు, దొమ్మటి రవీందర్, గుండ్ల ఓంకార్, రంజిత్, ఎర్రం రాజ్కు మార్, మట్టేవాడ కుమార్, ముకిడి అశోక్, వంగపండ్ల రాజయ్య యాదవ్, రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ , బోయిని ప్రసాద్, పుల్ల ప్రభాకర్ పాల్గొన్నారు

## 19న రాముని గుండాల కొండపై సామూహిక సత్యనారాయణ వ్రతం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 15:**
లోక కళ్యాణార్థం రాముని గుండాల కొండపై ఈనెల 19న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో ప్రజలంతా పాల్గొని దేవుడి కృపను పొందండనీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఒజ్జెల వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు ఆయన ఏబీసీ రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శనివారం పవర్ హౌజ్ కాలనీ లోని కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రామగుండం కొండపై నిర్మాణం అవుతున్న ధనుర్భాన రామాంజనేయ స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మనాలి ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో బుదవారం ఉదయం 10 గంటలకు ఆ కొండపై సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడానికి నిచ్చయించడం జరిగిందని తెలిపారు. వ్రతం అనంతరం కొండపైనే కార్తిక భోజనాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో కూర్చోదలచిన జంటలు ఈనెల 18వ తేదీ సాయంత్రంలోపు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్రతానికి అవసరమైన పూజా సామాగ్రినీ కూడా ట్రస్ట్ వారే అందించడం జరుగుతుందని వెల్లడించారు. వ్రతంలో కూర్చులో వారు సాంప్రదాయ దుస్తులను దరించి రావాలని సూచించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు

– డిసెంబర్ లో రాష్ట్ర మహాసభలు
– రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 15:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యధావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. ఇప్పటివరకు మహాసభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మానించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల





పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

**బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదం**

ఫెడరేషన్ ను విచ్చిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను, రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని



విచ్చినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్తృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ,ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మందితో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో-కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎం. యాదగిరి,వల్లాల జగన్,ఆర్.వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు,కర్ర అనిల్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

## రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు మునిసిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ .

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 15**
జమ్మికుంట మునిసిపాలిటి పరిది లోని ఫ్లయ్ ఓవర్ బిడ్జే క్రింది ఇరు వైపులా షాపు యజమానులు ప్రజలకు , వహన దారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా షాపు యజమానులు రోడ్డు పైకి అక్రమించారాడు అక్రమించిన వారి పై కఠిన చర్యలు తప్పవు . కమీషనర్ మొహమ్మద్ అయాజ్ . బ్రిడ్జ్ క్రింద ఇరు వైపులా షాపు లను బ్రిడ్జ్ క్రింద పర్య వేక్షించినారు మునిసిపల్ ఇంజనీర్ కు , సానిటరీ ఇనస్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి షాపు యజమానులు ప్రజలకు , వహన దారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా మీరు రోజు పర్య వేక్షణ చెయ్యాలి అని పలు సూచనలు చేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ , సదానందం, టి పి బి ఓ దీపిక , టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాధవ్, రామరాజు తో పాటు పారిశుధ్య జవానులు పలువురు పాల్గొన్నారు.





# జిన్నింగ్ మిల్లుల వద్ద సి.సి.ఐ. కొనుగోళ్లతో పాటుగా ప్రయివేటు కొనుగోళ్ళు కూడా నిలిపివేస్తాం

– మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 15**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భారత పత్తి సంస్థ (సి.సి.ఐ.) వారు ఎల్-1, ఎల్-2 విధానాల పేరిట జిన్నింగ్ మిల్లులను, స్లాట్ బుకింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున, తక్షణమే ఎల్-1, ఎల్-2 విధానాలు ఎత్తివేసి, అన్ని జిన్నింగ్ మిల్లులను ఒకే విధానము క్రిందికి తీసుకరావాలని, స్లాట్ బుకింగ్ విధానాన్ని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికిని నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున, తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు ఇచ్చినటువంటి




పిలుపు మేరకు జమ్మికుంట జిన్నింగ్ మిల్లుల వారు తేది 17.11.2025 సోమవారము నుండి అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద సి.సి.ఐ. కొనుగోళ్ళతో పాటుగా ప్రయివేటు కొనుగోళ్ళు కూడా నిలిపివేస్తామని మార్కెట్ కమిటి చైర్పర్సన్ కి, ఉన్నత శ్రేణి కార్యదర్శి కి వినతిపత్రము ఇవ్వడము జరిగినది.రైతు సోదరుల గమనించి, రైతులు ఎవరునూ కూడా వారి పత్తిని జమ్మికుంట మార్కెట్ యార్డునకు తీసుకరావద్దని మరియు "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ననందు స్లాట్ బుక్ చేసుకోవద్దని, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నటువంటి రైతులు కూడా పత్తి అమ్మకమునకు జిన్నింగ్ మిల్లులకుగాని, మార్కెట్ యార్డునకు గాని తీసుకరావద్దని రైతులకు విజ్ఞప్తి చేయడము జరిగినది.కావున, కొనుగోళ్ళు ప్రారంభమయిన వెంటనే పత్రికా ప్రకటన ద్వారా, సోషల్ మీడియా ద్వారా రైతులకు సమాచారము ఇస్తామని, రైతులు సహకరించగలరని విజ్ఞప్తి చేయనైనది.చైర్పర్సన్ వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట

# పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ

**తెలుగు వెలుగు విశాఖపట్టణం,నవంబర్14**
విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది.ఉదయం 10 గంటలకు నోవోటెల్ హోటల్లో ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. "పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా-యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్" అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది.సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 16 2025

## కార్తీక మాసం ముగింపు సందర్భంగా భక్తుల రద్దీ

- పోలీస్, ఆలయ అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు
- రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కార్తీక మాసం ముగింపు సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు.భక్తుల రద్దీ పెరగడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు. శనివారం ఆలయ ఈవో ఎల్. రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భీమేశ్వరాలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డు కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో భక్తులకు ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించి, ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్లాగౌడ్, డిఈ మధు రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం సందర్శించిన డీ ఎం హెచ్ ఒ డాక్టర్ చందు






**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 15**
జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆరోగ్య ఉప కేంద్రం టు పరిధిలో దుర్గ కాలనీ అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న యూనివర్సల్ ఇమ్యునైజేషన్(యు ఐ పి)ప్రోగ్రాం ను డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ సందర్శించి వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును రికార్డులను పరిశీలించడం తో పాటు వ్యాక్సినేషన్ కోసం వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు వ్యాక్సినేషన్ వేసుకోవడం వలన జరిగే జరిగే లాభాలు వ్యాక్సిన్ షెడ్యూల్ ప్రకారం సరైన సమయంలో వేసుకోవడం వలన పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనారోగ్యం దరిచేరకుండా ఉంటుందని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు, అలాగే అంగన్వాడీ కేంద్రంలోని సామ్,మామ్ చిల్డ్రన్ ని పరిశీలించి వయసుకు తగ్గ బరువు,ఎత్తు ఉండేలా చూసుకోవాలని మంచి పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి కేంద్రం టీచర్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మహెూన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఏఎన్ఎంలు మంజుల, రజిత అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

## తప్పుడు ప్రచారంతో అన్యాయంగా టీచర్ సస్పెండ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబరు 15**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎసీటీ వి.ఐ.ఎం. శ్రీనివాస్ ను జిల్లా విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రేరేపించే విధంగా సందేశాలు పంపడం, ప్రభుత్వ పథకాలు ప్రత్యేకంగా మిడే మీల్పై తప్పుడు సమాచారం పంచడం ద్వారా సంస్థ, శాఖ, ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు చేసినట్లు ఎంఈఓ జమ్మికుంట సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, KARIMANGAR
PRESENT: SRI S MONDAIAH, M.A., M.Sc., M.Ed., M.Phil.
Rc. No. 4981/A1/B2/2025 Date: 14.11.2025

SUB:- School Education – Sri. VIM Srinivas, SGT, MPPS (Girls) Jammikunta, Karimnagar district - Breaching the CCA Rules 1991 and Conduct Rules 1964 – placed under suspension under Rule 8(2) of TSCS (CCA) Rules 1991 –orders – Issued.

REF:- 1. Report Submitted by the MEO, Jammikunta. Dt: 12.11.2025.
2. Note orders of the District Collector, Karimnagar.

*****

ORDER:

Whereas it has primarily established that, Sri. VIM Srinivas, SGT, MPPS (Girls), Jammikunta, Karimnagar district, has been posting provocative messages to parents and students, spreading false news about Government Schemes such as Mid-day Meal, thereby damaging the reputation of the institution, Department, and Government. He used to record voice and Video in the School and threaten and blackmail the Teachers and Headmaster, and has a connection with the press, which is against the CCA Rules 1991 and TG Conduct Rules 1964.

And whereas, the undersigned, after careful consideration of the available material and having regard to the circumstances, is satisfied that it is necessary to place Sri VIM SRINIVAS SGT MPPS (G) Jammikunta Mdl:Jammikunta Karimnagar District under suspension with immediate effect.

Now, therefore, in exercise of the rules prescribed in T.G civil services (CCA) Rules 1991, the undersigned is hereby placed Sri VIM SRINIVAS SGT MPPS (G) Jammikunta Mdl:Jammikunta Karimnagar District under suspension with immediate effect. He shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period of this order remains in force, Sri VIM SRINIVAS SGT MPPS (G) Jammikunta Mdl:Jammikunta Karimnagar District shall not leave the headquarters without prior permission of the undersigned. The individual shall be paid a subsistence allowance during the period of his suspension as per F.R.53.

Action should be taken accordingly and receipt of these proceedings should be acknowledged forthwith.

District Educational Officer
Karimnagar

To
The individual through complex Headmaster ZPHS Jammikunta (B) Mdl: Jammikunta
The Mandal Educational Officer Jammikunta
Copy submitted to the District Collector Karimnagar for favor of information.

అలాగే, పాఠశాలలో ఆడియో–వీడియో రికార్డింగ్ చేయడం, గురువులు హెడ్మాస్టరు బెదిరించడం, బ్లాక్మెయిల్ చేయడం, మీడియాతో అనుచిత సంబంధాలు కలిగి ఉండటం వంటి ఆరోపణలు కూడా ఉన్నాయని జిల్లా విద్యా అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో టీ ఎస్ సి ఎస్ (సీసీఏ) రూల్స్ 1991 ప్రకారం డీఈఓ శ్రీ ఎస్. మొండయ్య ఆదేశాలతో శ్రీనివాస్ ను తక్షణమే సస్పెండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు హెడ్క్వార్టర్ను అనుమతి లేకుండా వదిలి వెళ్లరాదని ఆదేశాల్లో స్పష్టం చేశారు. సస్పెన్షన్ సమయంలో ఆయనకు ఎఫ్ ఆర్ 53 ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ అందజేయబడుతుంది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు డీఈఓ తెలిపారు.

## కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా 3వ మాహసభలను జయప్రదం చేయండి




**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లొ శనివారం కె జి కె ఎస్ నాయకులు మహాసభల ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్ లు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా మూడో మహాసభలను నవంబర్ 16వ తేదీ సంగారెడ్డి పట్టణంలోనీ అంబేద్కర్ భవనంలొ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈయొక్కమాహసభలకు రాష్ట్ర అధ్యక్షులు%వీఎ% రమణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య, గౌడ ప్రజా ప్రతినిధులు, మేధావులు, అధికారులు హాజరవుతున్నారని వారు అన్నారు. మహాసభల సందర్భంగా సంగారెడ్డి లోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నుండి ఉదయము 10:30 బైక్ ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని అందరూ అక్కడికి రావాలని జిల్లాలోని గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు సొసైటీల అధ్యక్షులు (టి ఎఫ్ టి)సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజ గౌడ్.జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్ గౌడ్ కృష్ణ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఓసి 3లో గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 15:**
ఆర్జీ 2 ఏరియాలో ఓసీ 3లో పని చేస్తూ 2025 వ సంవత్సరం అక్టోబర్ నెల వరకు 150 మాస్టర్ల కంటే తక్కువ హాజర్లు చేసిన ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ప్రకారం ఓసి3 మేనేజర్ ఆఫీసులో విధులకు హాజరు కావడంలో నిర్లక్ష్యం చూపుతు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు ఓసి3 గని సంక్షేమ అధికారి పి.సాయికృష్ణ, అజీజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ లో ఉద్యోగుల మరియు వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను కూడా స్వీకరించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, విధులు సక్రమంగా నిర్వహించినట్లైతే సహాయ సహకారాలను అందిస్తామని, కానీ విధులకు హాజరు కావడం ప్రాధాన్యత కలిగి ఉండాలని వారు స్పష్టం చేశారు. ఉద్యోగులు విధులకు హాజరుకావడంలో నిర్లక్ష్యం చేస్తే దానివల్ల వ్యక్తిగతంగా వారికి, అలాగే సంస్థకు ఏవిధంగా నష్టం కలుగుతుందో వివరించారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న కష్టమైన పనులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. రెండు రోజులు నిర్వహించిన కౌన్సిలింగ్ కు 28 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. కార్యక్రమములో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి శ్రీ రాజరత్నం, గని ఓఎస్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 15:**
ఓసిపి–1 ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసి ఓసిపి 2 కు బదిలీపై వెళుతున్న జంగేటి రాజశేఖర్ కు వీడుకోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. అలాగే ఓసిపి –1కి నూతనంగా ప్రాజెక్టు అధికారిగా విచ్చేసిన ప్రవీణ్ వి ఫాంటింగ్ కి ఆహ్వానం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ ఎనగందుల సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ 3, ఏపీఏ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి హాజరై ఇద్దరు ప్రాజెక్ట్ ఆఫీసర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 బ్రాంచ్ అడ్వైజర్ జక్కుల దామోదర్ రావు, బ్రాంచ్ సెక నారెట్ల శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ దేవ కుమారస్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు పంజాల వెంకటేశ్వర్లు, ముప్పిడి శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ కిషన్ రెడ్డి, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ వెంకటరాజ్యం, గాదే సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లాల శ్రీను, సేఫ్టీ కమిటీ మెంబర్ అత్తరుద్దీన్, తుంగపిండి ఆనంద్, సెక్షన్ ఇన్చార్జి రవీందర్, సిరాజుద్దీన్, కుడికాలు శ్రీను, బిక్షం, సత్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం తో కలిసి మల్లికార్జున ఖర్గే ని మర్యాదపూర్వకంగా కలిసిన నవీన్ యాదవ్.

- నవీన్ ను అభిందించిన మల్లికార్జున ఖర్గే.



**న్యూఢిల్లీ ప్రతినిధి నవంబర్ 15**
శనివారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వి. నవీన్ యాదవ్ ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకేను అందజేశారు..ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి.. ప్రజాసేవలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు..

## ప్రత్యేక లోక్ అదాలత్ లో 303 కేసులు పరిష్కారం



- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో 303 కేసులను పరిష్కరించడం జరిగిందని, అందుకుగాను బాధితులకు రూ.61,53,958/- లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి,ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రవీణ్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సృజన 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. మేఘన, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసులు కక్షిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



- నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అజారుద్దీన్ ను కలిసిన యునైటెడ్ టీం బృందం



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్ ను శనివారం యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ అజారుద్దీన్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ టీమ్ క్రియాశీల సభ్యులు డాక్టర్ మొహమ్మద్ అఖిల్ అహ్మద్, మొహమ్మద్ హాజీ, ఇబ్రాహీం ఖాన్, షఫీక్ పాషా,పాషా టైలర్, డిజిటల్ రికార్డ్స్ సీఈఓ మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ లు పాల్గొన్నారు.

## సాయి ఆశ్రమానికి 5000 రూపాయల విలువగల స్పోర్ట్స్ పరికరాలు అందజేత.

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 15**
జమ్మికుంట పట్టణానికి చెందిన జోగు సారంగపాణి జమ్మికుంట గర్ల్స్ హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయినారు. వాళ్ళ పాప నవ్య దివ్యాంగ విద్యార్థిని గత కొన్ని సంవత్సరాల క్రితం ఇదే ఆశ్రమంలో ఉంది. దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే స్పోర్ట్స్ మెటీరియల్ లేవని జోగుసారంగపాణి సార్ తెలుసుకొని,ఐదువేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు కి అందజేశారు.






ఒక పేరెంట్ గా మా దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే మెటీరియల్ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని, ఇది చిన్న సహకారమని ఇంకా మునుముందు ఆశ్రమానికి సహకరిస్తానని జోగు సారంగపాణి తెలిపారు. ఇట్లాంటి సహకారం అందించిన సారంగపాణి కుటుంబ
సభ్యులందరికీ మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది,పేరెంట్స్ కమిటీ కోశాధికారి శాంత తదితరులు పాల్గొన్నారు .

తెలుగు-వెలుగు

ఆదివారం నవంబర్ 16 2025

# భక్తుల సవరప్ప మరణంపై పునః విచారణ పూర్తి గా జరపాలి

### చట్ట పరమైన చర్యలు తీసుకుని వారి కుటుంబానికి న్యాయం చేయాలి

### బి జిల్లా ఎస్పి నీ కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

**నారాయణపేట జిల్లా నవంబర్ 15, తెలుగు వెలుగు**

నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి తండ్రి భక్తుల సవరప్ప మృతిపై సమగ్ర పునః విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్,పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్,గోపాల్ శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

చాలా రోజులు నుండి మేము గమనిస్తూనే ఉన్నామనీ.ఈ విషయం లో పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తా రని ఓపిక తొ ఉన్నామని అన్నారు.భక్తుల సవరప్ప ను కిడ్నాప్ చేసి ఉద్దేశపూర్వకంగా శాస్త్ర చికిత్స పేరుతో ప్రమాదం జరిపి వారి మరణానికి కారకులైనారు.ఇప్పటి వరకు సవరప్ప మరణం పై ఉన్న సందేహాల విషయం లో మహిళ కమిషన్ ఆదేశాల మేరకు చెపట్టిన పునః విచారణలో తేలిన విషయాలు చూసి ఖంగు తిన్నామనీ తెలిపారు.నాటి దొరల పాలనలో పోలీసులు,పోలిస్ వ్యవస్థ ఏ విధంగా నడుచుకు న్నారొ అర్థం అవుతుందన్నారు.నాటి పోలీస్ అధికారి బి.మారుతి, వారి కుటుంబ సభ్యుల పిర్యాదు లపై విచారణ చేయలేదు.చర్యలు చేపట్టలేదనీ,విచారణ చేయకుండా కుండా తమ విధులు నిర్లక్ష్యం వహించి మొదటి తప్పు చేశారన్నారు. విచారణ చేయకుండా జరిగిన నిజాన్ని దాచి తప్పుడు సమాచారంతో అసంపూర్తి సమాచారం తో చార్జి షీట్ వేసి పోలీసులు రెండవ తప్పు చేశారన్నారు.తమ తప్పులు బయటకు రాకుండా కప్పి పుచ్చుకొవడానికి జరిగిన సంఘటన దాచి తప్పుడు సమాచారం తో.. కిడ్నాప్ చేసినట్టు కాని,ఉద్దేశపూర్వ కంగా ప్రమాదం గురి చేసి నట్టు కాని,శాస్త్ర చికిత్స కారణం చేత కీ.శే.భక్తుల సవరప్ప తేది 12-2-2021 శుక్రవారం చనిపోతే, తేది : ఆదివారం 14-2-2021 నారాయణపేట కు శవాన్ని తెవడం.బౌన్సర్ల అండతొ,పోలీస్ సహకారంతో హడవి డిగా తక్కువ సమయంలో అంత్యక్రియలు జరపడం,శవానికి పోస్ట్ మార్టం జరిగితే దాచి పెట్టి ఉంచడం,క్యాన్సర్ లేకుంటే క్యాన్సర్ ఉందని ప్రచారం చేయడం,గుండె పోటు తో చనిపోయారు అని అబద్దం ప్రచారం చేయడంవిడ్డూరంగా ఉందని అన్నారు.ఆసుపత్రి లో అన్ ఫిట్ వయో వృద్ధునికి అవసరం లేకున్నా బలవంతంగా చికిత్స చేయడం,భారతీయ వైద్య చట్టం నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి వైద్యులు శాస్త్ర చికిత్స చేయడం జరిగితే దాచడం,కిడ్నాప్ లో పాల్గొన్నవారి పేర్లు,కిడ్నాప్ కు సహకరించిన వారి పేర్లు నమోదు చేయకుండా అసంపూర్తి,తప్పుడు సమాచారంతో చార్జ్ షీటు వేశారనీ తెలిపారు..ఆ రోజు ఎవ్వరు ఒత్తిడి వల్ల నొ,ఏ ప్రలొబాలకు లోంగి తమ విధుల పై నాటి పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహించారు.ఆ రోజు పోలీస్ అధికారులు చట్టం ప్రకారం నియమ నిబంధనల ప్రకారం విదులు నిర్వహించి ఉంటే భక్తుల సవరప్ప కిడ్నాప్ నుండి,ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి నుండి ప్రాణాలతో బయటపడి ఉండే వారనీ అన్నారు.కానీసం తెచ్చిన శవానికి పంచనామా,విచారణ చేయకపోవ డం,పొలిసులు చెపట్టిన రి ఇన్వెస్టిగేషన్ లొ బయట పడిందనీ అన్నారు.పోలీస్ అధికారులు నాడు చేసిన తప్పులను మళ్ళీ జరిగితే ఉపేక్షించేది లేదనీ స్పష్టం చేశారు.ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఏ ప్రభుత్వ శాఖలో అయిన ఏ ప్రభుత్వ కార్యాలయం లొ అయిన ఏ అధికారులు నైనా మన హక్కులను అడ్డుపడితే చట్ట ప్రకారం మన హక్కులను మనం వినియోగించు కుందామనీ అన్నారు. ముదిరాజ్ సోదరులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికైన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొనిరావాలని సూచించారు.ముదిరాజ్ పెద్దల మందరం కలిసి పరిష్కారం కోసం కృషి చేస్తాన్నారు.

గతంలో మాదిరి దొరల ప్రభుత్వం లో జరిగినట్టు కాకుండా మన నారాయణపేట జిల్లా వాసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉంది.కీ.శే.భక్తుల సవరప్ప మరణం పై పున విచారణ క్షుణంగా పూర్తి చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే డి జి పి వరకు సమస్యను తీసుకెళతామని స్పష్టం చేశారు.ఎస్పి స్పనందిస్తూ తప్పక విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.






# ఏబీవీపీ పరిగి శాఖ ఆద్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు పరిగి:నవంబర్ 15**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి శాఖ ఆధ్వర్యంలో పీజే వొకేషనల్ కళాశాలలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏబీవీపీ నగర అధ్యక్షులు శ్రీనివాస్ కళాశాల ఉపాధ్యాయులు ముజిబ్ మాట్లాడుతూ...భగవాన్ బిర్సా ముండా %-% బ్రిటీష్,మత మార్పిడులపై అగ్నిజ్వాలగా వెలిగిన వీరుడు జల%-%జంగిల్%-% జమీన్ తత్వానికి పునాది వేసిన ఆదివాసీ వీరుడు భారత స్వాతంత్ర్య చరిత్రలో గాంధీ, సుభాష్‌చంద్రబోస్,అల్లూరి, భగత్‌సింగ్ వంటి వీరుల పేర్లు మనకు సుపరిచితం.కానీ ఈ వీరులందరికంటే ముందే అరణ్యాల్లో అగ్నిజ్వాలగా లేచిన గిరిజన మహావీరుడు ఉన్నాడు అని ఆయన భగవాన్ బిర్సా ముండా బ్రిటీష్ పాలకులు గిరిజన ప్రాంతాల్లో రెండు ఆయుధాలను వాడారు %-ఒకటి తుపాకీ, ఇంకొకటి మతం అని తెలిపారు. సైన్యం ఒకవైపు,మిషనరీల మాయమాటలు మరోవైపు. గిరిజనులను క్రైస్తవ మతంలోకి మార్చి,వారి భూములు, సంస్కృతిని దోచుకున్నారు.






అలాంటి సమయంలో యువ బిర్సా ముండా తన ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపాడు అని తెలిపారు.అతని నినాదం నేటికీ ప్రతి గిరిజన హృదయంలో మార్మోగుతుంది అని అన్నారు.


బిర్సా ముండా తన ప్రజలకు మూడు ముఖ్య పాఠాలు నేర్పాడు భూమిని అమ్మవద్దు,సంస్కృతిని మరచిపోవద్దు, మతాన్ని కోల్పోవద్దు ఆయన త్యాగం ఫలితంగా 1908లో బ్రిటీష్ ప్రభుత్వం "చోటా నాగ్‌పూర్ టెనెన్సీ చట్టం" అమలు చేసింది. దీని వల్ల గిరిజన భూములు ఇతరుల చేతికి వెళ్లకుండా రక్షించబడ్డాయి అని తెలిపారు.అతని 25 ఏళ్ల జీవితం భారత చరిత్రలో 250 ఏళ్ల ప్రభావం చూపింది. ప్రకృతికి పూజ, మతమార్పిడికి ప్రతిఘటన, బ్రిటీష్ పాలనకు సవాలు ఇవే ఆయన జీవన మంత్రాలు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన ముగింపు కాదు మన సంస్కృతి, మన భూమి, మన గౌరవం కాపాడుకోవడమే నిజమైన స్వాతంత్ర్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి గణేష్ నాయక్, మహిళా కన్వీనర్ తులసి, ఖేల్ కన్వీనర్ మురళి, మణికంఠ, గణేష్, మహేష్, సాయి, భాను,కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం అందిస్తా..!

### బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి

**తెలుగు వెలుగు నవంబర్ 15**

హిందు జనశక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో శ్రీ జ్ఞానపీఠం మహర్షి సాధూ మహారాజ్ శ్రీ రఘోత్తమా మహారాజ్ తో కలిసి పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి.ఈ సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ... హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రతి దాడులు అవసరమని అన్నారు.హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. హిందువులు వ్యాపార అభివృద్ధి, నాయకత్వ ఎదుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. హిందూ జనశక్తి అద్యక్షులు లలిత్ కూమార్ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ ను అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారికంగా నిర్వహించక పోవడం బాధా కరమన్నారు.అనంతగిరి కొండలను కాపాడుకోవడం కోసమే ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం మొదలు పెట్టిన గిరి ప్రదక్షిణ రూపకర్తలకు అభినందనలు తెలిపారు.గిరి ప్రదక్షిణం ద్వారా హిందువులలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశమని భక్తితో పాటు ధర్మం పై అవగాహన అవసరమని హిందువులు సంఘటితమై అవసరమైతే ప్రతిదాడులకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.లవ్ జీహాద్ మత మార్పిడి లాంటి ప్రమాదాలను ఎదుర్కోవాలి అంటే కేవలం భక్తి ,భజనలతో పాటు ఎదిరించే తత్వం కూడా హిందువులల్లో పెరగాలి.ధర్మం కోసం పోరాటం, త్యాగం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో గిరి ప్రదక్షిణ రూపకర్తలు,హిందూ జనశక్తి రాష్ట్ర అద్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి , తాపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, టీయూ డబ్ల్యుజే వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు,హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు సారా జగన్, శ్రీధర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పాండుగౌడ్,నాయకులు జాజుల అనిల్,అజయ్ గుప్తా,శ్రీహరి, శివ కుమార్,వివిద హిందూ సంఘాల నాయకులు వ్యాపారులు పాల్గొన్నారు.





# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం

**నారాయణపేట జిల్లా నవంబర్ 15, తెలుగు వెలుగు**

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి.ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.ఎస్సీ 12, ఎస్ టి 4,పీహెచ్సీ1లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్,ఐ.పి.ఓ.నర్సింగ్ రావు,ఎల్.డి ఎం విజయ్ కుమార్,సీటిఓ ప్రవీణ్ కుమార్,యం.నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్,విద్యుత్ ఎస్సీ వెంకటరమణ,ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్,సాయి తేజ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మోనంద,డిపిఓ సుధాకర్ రెడ్డి,లేబర్ శాఖ తిలక్



# డిజిటల్ బోధనకు టీవీ ఎంతగానో ఉపయోగ పడుతుంది



### దోమ మండల ఎంఈఓ వెంకట్

**తెలుగు వెలుగుదోమ:నవంబర్ 15**

దోమ మండలం బొంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ నిర్వహించిన కార్యక్రమం లో గ్రామానికి చెందిన బోయిని చంద్రశేఖర్ స్మార్ట్ టీవీని మండల విద్యాధికారి వెంకట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది.విద్యార్థులకు అవసరం నిమిత్తం డిజిటల్ బోధనకు టీవీ ఎంతగానో అవసరపడుతుందని తెలియజేసారు.ఈకార్యక్రమంలో PACS చైర్మన్ యాదవ రెడ్డి , మార్కెట్ కమిటి డైరెక్టర్ శాంత కుమార్,PACS చైర్మన్ నసీమ బేగం,గ్రామ కార్యదర్శి మీనా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజి MPTC రాములు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతి రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్, శ్రీనివాస్,భసీర్,వెంకట్ రెడ్డి, మహేష్, బాలరాజ్, గ్రామస్తులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేవల్ కిషన్ సమాధి వద్ద నివాళు లర్పించిన కల్వకుంట కవిత



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 15,**

చేగుంట మండలం, పొలంపల్లి గ్రామ శివారులోని కామ్రేడ్ కేవల్ కిషన్ సమాధి వద్ద తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కవిత నివాళి అర్పించారు.

అనంతరం కవిత మాట్లాడుతూ....జిల్లాలో ప్రజా విప్లవానికి చేయూతనిచ్చి ప్రజలకు అనుకూలంగా, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినవాడు కేవల్ కిషన్. ముదిరాజు ముద్దుబిడ్డ కేవల్ కిషన్ అని అన్నారు.

కెవల్ కిషన్ ప్రశ్నించడం నేర్పించడం, ప్రత్యక్షంగా ఎన్నికల్లో కూడా పోటీ చేయడం జరిగింది.బ్రతికి ఉన్నన్ని రోజులు నాకు ప్రజలే ముఖ్యమని అన్న కేవల్ కిషన్, కిషన్ వారి స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ బాటలు వేసేందుకు మేము కూడా ఉంటామని అన్నారు. వీరితోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి జూబ్లీహిల్స్ గెలుపు బహుమతిగా ఇచ్చిన నవీన్ యాదవ్



**తెలుగు వెలుగు నవంబర్ 15**

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది నందుకు రాహుల్ గాంధీ ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,టీపీసీసీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కేసి వేణుగోపాల్,తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ లో గెలుపొందిన నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కలవడం జరిగింది.

# పరిశ్రమల స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి




**నారాయణపేట జిల్లా నవంబర్ 15, తెలుగు వెలుగు**

పరిశ్రమల స్థాపనతో పదిమందికి ఉపాధి లభించే విధంగా ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులు ముందుకెళ్లాలని జిల్లా పరిశ్రమల మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ తెలిపారు. శనివారం కోస్గి పట్టణంలో ని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులకు పరిశ్రమల వ్యవస్థాపకతపై అవగాహన కల్పించారు.చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని స్వయం ఉపాధి వల్ల ఇతరులకు కూడా ఆదుకునేలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐపిఓ నర్సింగరావు ఎల్డీఎం విజయ్ కుమార్,ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,వెంకటరెడ్డి,ఏడీసీ మేనేజర్ నవీన్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్ర వ్యవస్థలో రెవిన్యూ శాఖ




### స్పందించని పేట తాసిల్దార్
### అక్రమాలకు అడ్డే లేదంటున్న మట్టి మాఫియా డాన్
### ములఖత్ అయ్యారంటూ హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
### అధికార ప్రజాప్రతితుల అనుచరుడిని అంటూ మట్టి దోపిడీ ఇష్టారాజ్యం
### ఎమ్మెల్యే పేరుతోనే నడుస్తున్న దందాలు, ఇకనైనా తీరు మార్చుకోండి అంటూ స్థానికులు

**కొత్తగూడెం నవంబర్ 15 తెలుగు వెలుగు**

మట్టి మాఫియా కొత్త రంగాలను సిద్ధం చేస్తున్న ఘటనలు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలో అక్రమ వ్యాపారస్తులు రెచ్చిపోతున్న ఘటనలు గణనీయంగా ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో పటిష్టాత్మకంగా ప్రజాప్రతినిధుల నామధ్యేయాలు, అక్రమాల విషయంలో ఏ ఒక్క అనుచరులు ప్రవళించకూడదు అన్న ప్రత్యుత్రాలను తుంగలో తొక్కుతూ, ఇష్టను రీతిలో మట్టిని వ్యాపారంగా మలుచుకొని ప్రత్యేకంగా సెలవు దినాల్లోనే అదును చూసుకొని మండల సరిహద్దుల్లో ఉన్న నర్సరీలకు ఒక్కొక్క ట్రాక్టరు మట్టిని వేల రూపాయలకు అమ్ముకుంటూ ప్రభుత్వ అధికారులను, అధికార ప్రజాప్రతినిధులకు పేర్లు చెబుతూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్న వైనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట మండలం లో చోటు చేసుకుంటుంది,

పదుల సంఖ్యలో ట్రాక్టర్లతోటి అధికారికంగా కొన్ని అణాధికారికంగా ఉన్న బంగారంలా మలుచుకుని ఎర్ర మట్టిని నర్సరీల యజమానులతో ఒప్పందం కుదుర్చుకొని ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్న దళారులు మండలంలో అనేకమందే ఉన్నారు,



భారీ యంత్రాలతోటి పదుల సంఖ్యలో ట్రాక్టర్లను ఉపయోగిస్తూ అధికార యంత్రం పట్ల ఎలాంటి భయభ్రాంతులు లేకుండా యద స్వేచ్ఛగా ఎర్రమట్టిని తరలిస్తున్న విషయాన్ని తెలియపరిచినప్పటికీ , రెవిన్యూ శాఖ కానీ, మైనింగ్ శాఖ కానీ కనీస స్పందన లేకపోవడం పట్ల మండల ప్రజలు అధికార యంత్రాంగం పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు,

మట్టి మాఫియా ప్రతినిధులు మాత్రం పరిణితి అనుమతులు నిమిత్తమే మట్టిని తవ్వుతున్నామని చెప్పుకొస్తా ఉండటం మండలంలో ఆశ్చర్యకర విషయం గా మారింది,

మరోవైపు స్థానిక శాసనసభ్యులతో పాత్రికేయుల వ్యతిరేక ప్రచరణ ప్రలోబిస్తామన్న భయభ్రాంతులను గురి చేస్తా ఉండటం మరో విశేషంగా మారింది,

స్థానిక ప్రజానీకం మాత్రం నిజంగా శాసనసభ్యులు మట్టిని నర్సరీలకు రుసుము కోసమే తోడేస్తున్నారా అన్న అనుమానాలు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి, ఇదంతా గమనిస్తున్న నియోజకవర్గ ప్రజలు, నియోజకవర్గ అధికార ప్రజాప్రతినిధి, స్థానిక అధికారులు ములఖత్ అయ్యారు అంటూ గుసగుసలు నియోజకవర్గ వ్యాప్తంగా సాగుతున్నాయి,

ఓవైపు నియోజకవర్గంలో భారీ యంత్రాలతో మట్టిని తోడేసి రుసుమును పొంది నియోజకవర్గంలో సమస్యలు లేకుండా తరిమి కొడతారన్న వాస్తవాలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి,

సామాన్య మానవుడికి తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు గుప్పెడంత అయినా దొరకని మట్టి కోసం పేదలు పోరాటం చేస్తుంటే, ఓవైపు చేపల చెరువులంటూ, నర్సరీల అభివృద్ధి అంటూ అధికారుల పేర్లు, అధికార ప్రజాప్రతినిధుల పేర్లు చెబుతూ ఒక్కొక్క ట్రాక్టరు మట్టిని వేల రూపాయలకు అమ్ముకోవడం లబ్ధిదారులైన ఇంటి నిర్మాణ యజమానులకు నిరాశ గానే మిగిలిందని తెలుపుతున్నారు,

ఇదంతా గమనిస్తున్న స్థానిక ప్రజలు అధికార యంత్రంగా నిద్ర పోతుందా అంటూ టైటిల్ ను ఖరారు చేశారు,

### అశ్వరావుపేట తాసిల్దార్ వివరణ

అక్రమాలను బహిర్గతం చేయాలి, నిలిపివేయాలి, అన్న లక్ష్యం తోటి, అనేకసార్లు సంఘటనా స్థలం నుంచి చరవాణి ద్వారా అశ్వరావుపేట తాసిల్దార్ కు సమాచారం చేరవేయాలన్న లక్ష్యం తోటి ప్రయత్నించినప్పటికీ ఎలాంటి స్పందన లేదు (కాల్ లిఫ్ట్ చేయలేదు, అనేకసార్లు కాల్ కట్ చేశారు)

### మైనింగ్ శాఖ వివరణ

అనేకసార్లు అక్రమాలను తెలపాలన్న, ఆపాలన లక్ష్యం తోటి మైనింగ్ శాఖకు చరవని ద్వారా తెలియపరచాలన్న దూర దృష్టి తోటి ప్రయత్నాలు కొనసాగించినప్పటికీ మైనింగ్ శాఖ స్పందన లేకుండా పోయింది, అనేకసార్లు ప్రయత్నించినప్పటికీ, చివరిగా స్పందించి అశ్వరావుపేట మండలంలో పర్యటించి పది రోజులె అవుతుంది, అందుబాటులో లేము, త్వరలో వస్తాము, సిబ్బంది లేరు అంటూ చెప్పుకొస్తా ఉండటం ఆశ్చర్యంకి గురిచేస్తుంది,

### స్థానిక ప్రజల అభిప్రాయం

నిజంగా అధికార ప్రజాప్రతినిధులు, అధికారులు మూలఖాత్ అయి ఉంటారు, బహిరంగంగా మట్టిని రవాణా చేస్తున్న స్పందించకపోవడం బాధాకరమని ఇందిరమ్మ ఇళ్లకొరకు అనేక అవస్థలు పడుతున్నామని, సామాన్య మానవుడికి మట్టి, ఇసుక అందుబాటులో లేవని భావోద్వేదానికి గురయ్యారు.

# భగవాన్ బిర్స ముండా 150వా జయంతి ఉత్సవాలు

ఈ రోజు కాల్వపల్లి గ్రామంలో 150వ భగవాన్ బిర్సముండా జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను గారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక మహనీయుడి 150 వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు మనం ఇక్కడ సమావేశమయ్యాము. ఆయనే గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, స్వాతంత్ర్య సమరయోధుడు, భగవాన్ బిర్సా ముండా.ప్రతి సంవత్సరం నవంబర్ 15న మనం జరుపుకునే ఈ బిర్సా ముండా జయంతిని భారత ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన గౌరవ దినోత్సవం)గా ప్రకటించి, గిరిజన సమాజం దేశానికి చేసిన గొప్ప సేవలను, త్యాగాలను స్మరించుకుంటోంది.






## బిర్సా ముండా ఎవరు....?

బిర్సా ముండా 1875వ సంవత్సరం నవంబర్ 15న ప్రస్తుత జార?ండ్‌లోని ఉలిహతు గ్రామంలో జన్మించారు. ఆయన కేవలం 25 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ, బ్రిటీష్ సామ్రాజ్య పాలనలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని, దోపిడీని ఎదిరించి ఉల్గులన్ (గొప్ప తిరుగుబాటు) అనే ఉద్యమానికి నాయకత్వం వహించి చిరస్మరణీయమైన చరిత్రను సృష్టించారు.

గిరిజన సమాజం ఆయనను సాక్షాత్తు "ధర్తీ ఆబా" (భూమికి తండ్రి / భూమి దేవుడు) గా భావించి పూజించేది.

## బిర్సా ముండా పోరాటం

బిర్సా ముండా పోరాటం మూడు ప్రధాన అంశాల చుట్టూ కేంద్రీకృతమై ఉంది:

భూమి హక్కుల పరిరక్షణ: అటవీ సంపద, భూమిపై గిరిజనులకు ఉన్న హక్కులను బ్రిటీష్ పాలకులు, స్థానిక భూస్వాములు లాక్కోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం పోరాడారు.

సాంస్కృతిక పరిరక్షణ: క్రైస్తవ మిషనరీల మత మార్పిడులు, గిరిజన సంస్కృతిపై జరుగుతున్న దాడిని ఎదుర్కొని, వారి ఆచారాలు, సంప్రదాయాలను కాపాడాలని ఉద్బోధించారు.

సామాజిక సంస్కరణ: ఆయన కేవలం రాజకీయ నాయకుడిగానే కాక, సమాజంలో నెలకొన్న దురాచారాలకు వ్యతిరేకంగా, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని ప్రోత్సహించారు.

నేటి తరానికి స్ఫూర్తి

బిర్సా ముండా జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి శిఖరం. ఆయన పోరాటం నుండి మనం నేర్చుకోవలసిన ముఖ్య విషయాలు:

నిర్భీతి: అతి చిన్న వయసులోనే అపారమైన శక్తిగల బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలబడటం ఆయన ధైర్యానికి నిదర్శనం.

ప్రకృతి ప్రేమ: గిరిజన సమాజం ప్రకృతితో మమేకమై జీవిస్తుంది. ఈ ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ ఆవశ్యకతను ఆయన జీవితం మనకు గుర్తు చేస్తుంది.

ఐక్యత: గిరిజన తెగలన్నింటినీ ఏకం చేసి, తమ హక్కుల కోసం పోరాడేలా చేయడంలో ఆయన చూపిన నాయకత్వం, ఐక్యత యొక్క శక్తిని తెలియజేస్తుంది.

భగవాన్ బిర్సా ముండా మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో అడవి బిడ్డలు చేసిన త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం. ఆయన వారసత్వాన్ని మనం గౌరవించాలి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.

ఈ జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా, బిర్సా ముండా చూపిన ధైర్యం, సత్యం, న్యాయం అనే మార్గంలో మనం కూడా నడుస్తామని ప్రతిన బూనుదాం.ఈ కార్యక్రమంలో తుడు0దెబ్బ జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ కళాబృందం మధు గ్రామ పెద్దలు సిద్ధబోయిన నరసింగరావు తేజమూర్తి కొప్పుల కృష్ణారావు యాలం రవి తిప్పనపల్లి అల్లెం రమేష్ ఎల్లాస్వామి మడప దేవయ్య యూత్ కుడుముల రాజు అల్లెం సతీష్ స్వామి సమ్మయ్య నరేష్ మహిళా సంఘాలు కొప్పుల స్వాతి హేమలత లు తదితరులు పాల్గోన్నారు

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే

### ప్రజల కష్టమంతా విద్య వైద్యానికి సరిపోవడం లేదు
### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరి:-దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా,పాలకులు మారిన ప్రజల యొక్క ఆర్థిక,సామాజిక పరిస్థితుల్లో మార్పు మాత్రం రాలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు.ప్రజలు ఆరు కాలం కష్టపడితే వచ్చిన డబ్బులు మొత్తము విద్యా,వైద్యానికి సరిపోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు.శనివారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని,గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు.ఇంకా అనాజిపురం గ్రామంలో చాలా వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని,వాటికి తక్షణం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని అన్నారు.ఇండ్లపై నుండి విద్యుత్తు లైన్లు పోవడం వల్ల ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని,అన్ని వార్డులను సర్వే చేసి ఇండ్ల పైనుండి వెళ్లిన విద్యుత్తు లైన్లను తొలగించాలని అధికారులను కోరారు.ప్రభుత్వము ప్రధానంగా ప్రజలకు అత్యంత కీలకంగా ఉపయోగపడేది విద్య,వైద్యమని చాలా మంది పేదలు తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక,ప్రైవేటు వైద్యము చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని,చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము విద్య,వైద్యము ప్రభుత్వ రంగంలో అందించాలని,ప్రజల యొక్క సామాజిక,ఆర్థిక స్థితిగతులలో మార్పు రావడానికి తగిన చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు.

# పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ ద్వారా బొంపల్లి పాఠశాల ఎన్నిక



**తెలుగు వెలుగు/దోమ:నవంబర్ 15**

తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) డిజిటల్ తరగతులను డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి పరిగి ప్రాంతాన్ని ఎంచుకోవడం అందులో దోమ మండలం బొంపల్లి గ్రామాన్ని రాష్ట్రంలోనే మొదటి గ్రామంగా ఎంచుకోవడం జరిగింది. అందుకుగాను బొంపల్లి పాఠశాలలో ఐదో తరగతిచదువుతున్నటువంటి ఆదిత్య అను విద్యార్థి చేత ఎస్ సి ఆర్ టి నందు డెమో క్లాస్ ఇప్పించడం చారిత్రాత్మకం. బొంపల్లి పాఠశాలను సందర్శించి ఎంఈఓ వెంకట్, ఉపాధ్యాయులతో విద్యార్థుల సమీక్షంలో ఏఐ డిజిటల్ గురించి చర్చించడం జరిగింది.

# రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి




**తెలుగు వెలుగు దోమ: నవంబర్15**

దోమ మండల పరిధిలోని మోత్కూర్,బొంపల్లి,బాస్ పల్లి, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకారం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,యాదయ్య గౌడ్, అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతు కుమార్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మేనేజర్ యాదగిరి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ టిఎఫ్ మండల అధ్యక్షులు గా జగన్ లాల్ ఎన్నిక



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 15,**

టిఆర్ టిఎఫ్ చేగుంట మండల అధ్యక్షులుగా కే జగన్ లాల్, ప్రధాన కార్యదర్శిగా దేవరాజ్, ఎన్నికయ్యారు వీరి ఎన్నిక పట్ల టిఆర్ టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రణీద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు టీ అర్ టీ ఎఫ్ నడుస్తుందని.మండలం ఉన్న ఉపాధ్యాయ మిత్రులంతా, టిఆర్ టిఎఫ్ ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు, అధ్యక్షులు జగన్ లాల్ మాట్లాడుతూ

మాపై నమ్మకముంచి భాద్యతలు అప్పగించినందుకు, జిల్లా అధ్యక్షులకు, మాకు సహకరించిన, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై, తమ వంతు భాద్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు,

జిల్లా కౌన్సిలర్ లుగా వి వెంకన్న, అబ్దుల్ రషీద్, శ్రీనివాస్, ఎన్నికయ్యారు.

### జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నివాళులర్పించిన కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గాంధీభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహానీయ నాయకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, నెహ్రూ గారి స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకున్నారు. ఆయన పథం దేశనిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. నెహ్రూ జయంతి అదే సమయంలో దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నందున చిన్నారులందరికీ ప్రమోద్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత భవిష్యత్తు అయిన పిల్లలు విజ్ఞానంలో, సృజనాత్మకతలో ముందుకు సాగాలని, వారి కలలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాచమల్ల రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# “సత్వర న్యాయమే ధ్యేయంగా ప్రత్యేక లోక్ అదాలత్”

## జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ



మహబూబాబాద్ జిల్లా లో
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక లోక్ అదాలత్ విశిష్టతలను వివరించారు. జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులతో పాటు ప్రీ లిటిగేషన్ విధానంలోని కేసులను కూడా పరిష్కరిస్తామని అయితే ప్రత్యేక లోక్ అదాలత్ లో మాత్రం కేవలం కోర్టులలో ఆపరిష్కృతంగా ఉన్న కేసుల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకున్నట్లయితే ఎటువంటి కోర్టు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని, పైగా ఆ కేసులలో ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి ఇస్తారని న్యాయమూర్తి తెలిపారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న సాధారణ కేసులను రాజీమార్గంలో పరిష్కరించటం ద్వారా మిగిలిన సమయాన్ని కోర్టులు క్లిష్టమైన వ్యాద్యాల పరిష్కారం పై కేంద్రీకృతం చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించటానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం కృషి చేసిందని అభినందించారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో భాగంగా ఇప్పటివరకు అధిక సంఖ్యలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి ని న్యాయమూర్తి అభినందించి మొక్కను బహుకరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని



షాకెల్లి మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను తెలుసుకొని వినియోగించ కొనడంలో మహబూబాబాద్ జిల్లా ప్రజలు సఫలీకృతమయ్యారని అన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి కృషిచేసిన పోలీసు అధికారులను అభినందించిన న్యాయమూర్తి ఈ ఒరవడిని డిసెంబర్ నెలలో జరిగే జాతీయ లోక్ అదాలత్ వరకు కూడా కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు స్వాతి మురారి, అర్వపల్లి కృష్ణ తేజ్, ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి సిద్ధార్థ, మహబూబాబాద్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి, న్యాయవాదులు పోలీసు అధికారులు కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం భూమి వివాదంలో రాజీపడిన ఇరువర్గాలను జిల్లా న్యాయమూర్తి అభినందించి మొక్కను బహుకరించారు.

# రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై ఛలో ఢిల్లీ





కరపత్ర ఆవిష్కరణ చేసిన రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ బాబు
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాల సంఘ భవనంలో మండల అధ్యక్షులు ఎడ్ల. సందీప్, రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రాంచంద్రం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బొల్లుమాళ్ళ సదానందం, రాష్ట్ర నాయకులు దామెర సత్యం, దామెర నర్సయ్య రాజన్న సిరిసిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల రాజ్ కుమార్, ఆధ్వర్యంలో ఇట్టి ఆవిష్కరణ చేపట్టడమైనది

జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం “ఛలో ఢిల్లీ” కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.

నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా, మహిళలకు, పురుషులతో సమానమైన, హక్కులను, కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగ%శీ% కల్పిస్తూ పాల్పడుతున్నారు, ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ గారిపై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు, అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను గో. 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానా న్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది, పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంద కులాల మరియు దళిత నాయకులు, కార్యకర్తలు , పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంద కులాల ప్రతినిధులు మరియు దళిత నాయకులంతా నవంబర్ 25, 26 తేదీలలో జరిగే ఢిల్లీ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

**డిమాండ్లు.**

పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి.

జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి.

శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలి. (నవంబర్ 25న ఢిల్లీలో నిరసన)

ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి.

ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలి.

దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి.

భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్. డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలి.

కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేద్కర్ గారి ఫోటోను ముద్రించాలి.

బ్యాగరి కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి.

ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలి.

రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలి. లాంటి డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందన్నారు. నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో లింగాల దాసు, రేసు జగన్, పాటి దేవయ్య, నీరటి భాను, సత్యం, జితేందర్, సురేష్, నరసింహులు, సందీప్, అరుణ్, సాయి చందు, రాజు, సతీష్, రవి, ప్రశాంత్, రాకేష్, ప్రవీణ్, మల్లేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# గీతాంజలి స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు





మహబూబాబాద్ పట్టణ పరిధిలో
గీతాంజలి హైస్కూల్ మరియు గీతాంజలి ప్రైమ్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వైస్-ప్రిన్సిపల్ మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా ఈ రోజు పాత్రలను పోషించారు, ఈ స్థానాలకు అవసరమైన ప్రయత్నాలు మరియు అంకితభావంపై అంతర్దృష్టిని పొందారు.
కార్యక్రమంలో ఆటలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ
పిల్లలే దేశ భవిష్యత్తు. వారి ఆలోచనలు, సృజనాత్మకతే సమాజానికి మార్గదర్శకం. ఈరోజు పిల్లల్లో కనిపించే నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు భారతానికి బలమైన పునాదులు అవుతాయి. గురువులే ఈ పునాదులు వేస్తారని ఎప్పుడూ నమ్ముతాను” అని తెలిపారు.
తన పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, “నన్ను నమ్మి ప్రోత్సహించిన నా గురువులే నన్ను ఈ స్థానానికి తీసుకువచ్చారు” అని చెప్పారు.
పాఠశాల డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ
గురువుల పాత్ర అనేది పుస్తకాలు నేర్పడంలో మాత్రమే కాదు, జీవితం నేర్పడంలో ఉంది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక బిడ్డ భవిష్యత్తును మార్చగలరు. పిల్లలు సద్వినియోగం చేసుకునే విధంగా అవకాశాలు ఇవ్వాలి” అని అన్నారు
కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ప్రియాంక సర్కార్ మరియు మాయ ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

# వైభవంగా పాలెం లో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

## 106 భక్తుల కుటుంబాలతో కార్తిక వ్రతాలు...



బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మి అలెర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని కార్తిక చివరి శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు.కార్తీక శనివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని, శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. స్వామి వారి వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు త్వరగా నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని అర్చకులు చెప్పారు.ప్రతి శనివారం విచ్చేసినటువంటి భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్,గాడి సురేందర్,కృష్ణ గౌడు, గోపాలస్వామి,శేఖర్, జగదీష్ కుమార్ ,ఆలయసిబ్బంది బాబయ్య ,శివ కుమార్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరస్తు శుభమస్తు కళ్యాణమస్తు

## వ్యవసాయ శా ఖా మాత్యులు శ్రీ తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు.
## తెలిపిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.




ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసి జిల్లా ప్రజలతో శహభాష్ అనిపించుకున్న, ముఖ్యంగా భద్రాచలం లో కరకట్ట నిర్మాణం లో పట్టణ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి గా అందరి అభిమానం పొందిన
రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు గౌ. శ్రీ. తుమ్మల నాగేశ్వరరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు శ్రీ సీతారామచంద్రస్వామి వారి శు భాశీస్సు లు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో
శ్రీ తుమ్మల నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు, ఉన్నత పదవులు పొందాలని పవిత్ర కార్తీక మాసం సందర్భంగా పార్వతి పరమేశ్వరులను ప్రార్థించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ జిల్లా



నెల్లికుదురు మండలలోని మునిగాలవీడు గ్రామానికి చెందిన గరగని కళమ్మ -వెంకన్న దంపతుల కుమార్తైన ప్రవళిక వివాహం రవి కుమార్ గౌడ్ తో శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఏబి.ఫంక్షన్ హాల్ లో జరగగా.ఈ వివాహ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఉమా దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు.. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు పిల్లా పాపతో సుఖశాంతులుగా ఉండాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు.
అనంతరం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వరుడు కొబి - దీప్తి చాందిని తో వివాహం జరగగా.. బొడ వసంత్ లాల్ లీలా దంపతుల ఆహ్వాన మేరకు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఉమా దంపతులు ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శివ పార్వతి కళ్యాణం,





**కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవం,**

శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ని కాలభైరవ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు,ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు తమ వంతు సహకారాన్ని అందిస్తాం ఆది శ్రీనివాస్ కేకే మహేందర్రెడ్డి,మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని అతి పురాతన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,మొదటగా ఆలయ కమిటీ వారు మంగళ వాయిద్యాలతో వారికి ఘనస్వాగతం పలికారు రాజన్నపేట గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం కాలభైరవ స్వామి సంతాన నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి, హంపి పీఠాధిశులు విద్యారణ్య విరూపాక్ష పరమహంస శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాముల కరకములములచే కార్యక్రమంలు నిర్వహించినందుకు ఆలయ కమిటీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్రంలో రాజన్నపేట గ్రామంలో పాడిపంట ప్రజలందరూ సుఖసంతోషాలతో చూడాలని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసి నందుకు గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు,ఈ సందర్భంగా రాజన్నపేట దేవాలయ కార్య నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు మహోత్సవం సందర్భంగా యంత్ర ప్రతిష్ట విగ్రహా ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కాలన్యాస నేత్రో అన్నం మహాబలి నివేదన పూర్ణహుతి కలశంలచే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ రామకోటి రామచంద్ర శర్మ పర్యవేక్షణలో వైభవంగా జరిపించారు,మూడు రోజులు సువాసిని స్త్రీలచే సౌందర్యలహరి లలితా సహస్రనామ పారాయణములు నిర్వహించారు,కమిటీ వారు పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, శ్రీ శివ పార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అనంతరం స్వామివారి పల్లకి సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రధాన వీధుల్లో అనంతరం ఆలయం వరకు నిర్వహించారు,స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, ఏజీపీ పసుల కృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరిశెట్టి తిరుపతి , గిరిధర్ బండారి బాల్రెడ్డి , తాజా మాజీ సర్పంచులు రవీందర్ గుప్తా , కదిరే శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ శెట్టిపల్లి బాలయ్య మేడిపల్లి రవీందర్ స్థానిక రాజన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు

# స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి ...

**రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ ...**






స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ బ్రెడ్ పంపిణీ అనాధ ఆశ్రమం జరిగింది మాజీ పార్లమెంట్ సభ్యులు సూపర్ స్టార్ కృష్ణ సినీ రంగంలో ఒక అల్లూరి సీతారామరాజు కార్మికుల గురించి ఈనాడు చిత్రం తీసిన ఘనత వ్యవసాయం గురించి పాడిపంటలు చిత్రం మంచి చిత్రాలు తీసిన 365చిత్రాలు తీసిన ఘనత మా తెలుగు చలనచిత్ర రంగంలో 70 ఎంఎం ఈస్ట్ మాన్ కలర్ మరియు స్టీరియో ఫోన్ కి సౌండ్స్ ఎన్నో చిత్రాలు మొదటగా తీసిన వ్యక్తి కృష్ణ ఆపదల్లో ఉన్నవారికి ఆదుకోవడం వరద బాధితుల సహాయం మరెన్నో కార్యక్రమాలు చిత్ర సీమకు పరిచయం చేసినరూ అలాగే వాళ్ళ వారసుడు సూపర్ స్టార్ మహేష్ బాబు పేద ప్రజలకు చిన్న పిల్లలకు 5000 గుండె ఆపరేషన్లు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించినాడు కొన్ని ఊర్లు దత్తత తీసుకున్నాడు రాబోయే రోజుల్లో ఒక మరెన్నో కార్యక్రమాలు పేద ప్రజలు సహాయ కార్యక్రమాలు చేస్తారని అన్నారు జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు నాగే ల్లి శ్రీనివాస్ రెడ్డి దండు నరేష్. ఎండి షఫీ కృష్ణ బాలరాజ్ రమేష్ ప్రేమ్ జానీ తుమ్మల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కాశ కుల సంక్షేమం ప్రభుత్వ దృష్టి కోసం ఎదురుచూస్తున్న కష్టజీవులు



జీవితమంతా రాళ్లు కొడుతూ చెమట చిందిస్తూ ప్రమాదాలు ఎదుర్కొంటూ జీవించే మా తుర్కాశ కమ్యూనిటీ పరిస్థితి ఇప్పటికీ మారలేదు ఎంతో శ్రమ పడుతున్న మా ప్రజల బాధలు ప్రభుత్వానికి స్పష్టంగా కనిపించకపోవడం విచారకరం ఎక్కడో ఒక మూలలో దూళిలో రాళ్ల దగ్గర బండలు పగలగొడుతూ కూలి పనిచేసే మా ప్రజలు ఆవేశం కాదు అభ్యర్థన కాదు కేవలం కనీస సంక్షేమం కోసం చూస్తున్నారు ఈ నేపథ్యంలో మైనార్టీ మంత్రివర్యులు అజారుద్దీన్ ఒక చూపు సానుభూతితో చూడాలని వినమ్రంగా కోరుతున్నాము మా ప్రజల రోజువారి కష్టాలు కుటుంబాల బాధలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి హృదయాన్ని కదిలించే అంశమే తుర్కాశ కమ్యూనిటీ సంక్షేమాన్ని ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించాలి మా తుర్కాశ కమ్యూనిటీ ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నది ఒక్కటే ప్రభుత్వ దృష్టి కూలీల కష్టం ప్రమాదాలు జీవనోపాధి సమస్యలు దృష్టిలో ఉంచుకొని మాకు మా కులాన్ని గుర్తించి కనీసం కొంత బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలి ఇది మా వర్గానికి ప్రత్యేక అనుగ్రహం కాదు.. జీవన భద్రత కోసం అత్యవసరం.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ..

**పుస్తక గ్రంథాలయంలో ప్రదర్శన...**






58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు 2వ రోజు జిల్లా కేంద్ర పుస్తక గ్రంథాలయంలో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనైనది

ఈ కార్యక్రమాన్ని టిఎన్జీవో రాష్ట్ర నాయకులు శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ మాయ దశరథ, భువనగిరి మండల తహసీల్దార్ శ్రీ అంజి రెడ్డి ప్రారంభించినారు . అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశనికి అతిథులుగా భువనగిరి మండల తహసీల్దార్ శ్రీ అంజి రెడ్డి . టీఎన్జీవో రాష్ట్ర నాయకులు శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి , పెన్షనర్ సంగం జిల్లా అధ్యక్షులు శ్రీ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ హాజరైనారు. ఈ సమావేశంలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పింగళి వెంకటకృష్ణ రావు రచించిన సుమారు 100 పుస్తకములు అతని కుమారుడు శ్రీ పింగళి పవన్ కుమార్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బహుకరించినారు . ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించనైనది. ఈ సమావేశంలో వేదికపై ఉన్న అతిథులు అందరూ తమ తమ సందేశాలను వినిపించినారు. చివరిగా అతిథులందరినీ శాలువాలతో సన్మానించనైనది ఇంకా ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు టీ. మధుసూదన్ రెడ్డి జి రాజ్యలక్ష్మి, సిహెచ్ రుకోదర్, కే జంపయ్య మరియు గ్రంథాలయ ఉద్యోగులు మరియు శ్రీ మాటూరి బాలేశ్వర్ ,శ్రీ తాడూరి కిష్టయ్య ,శ్రీ అక్కినేనిపల్లి నరసింహారావు, మరియు లీడర్స్ తదితరులు

# కనుల పండుగగా శనేశ్వర స్వామి వ్రతాలు....

**306 మంది దంపతులతో శనీశ్వర స్వామి వ్రతాలు**
**జన్మరత్య గోచార రీత్యా శని గ్రహ నివారణ నిమిత్తమే శనేశ్వర వ్రతాలు...**
**ఆలయ ప్రధాన అర్చకులు**
**డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి...**





మానవునికి జన్మ రిత్యా గోచార రీత్యా అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి శని గ్రహ ప్రభావం నివారణ నిమిత్తం శనేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించడంతో గ్రహశాంతి ప్రాప్తిస్తుందని అన్నారు.

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం నాడు 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు కన్నుల పండుగగా జరగాయని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వేద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన శనేశ్వర స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. శనీశ్వర స్వామి అనుగ్రహం పొందుటకు స్వామివారికి తిలతల అభిషేక పూజలు చేశారు. స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందుటకు,తృప్తి చెందుటకు శనీశ్వర స్వామి వ్రతాలు నిర్వహిస్తారని అన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శనేశ్వర స్వామి వ్రతాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించి స్వామివారి యొక్క కథలను వినిపించారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మ సూత్రం గల పరమశివుని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ ఆవరణలో దేవాలయం, గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నీటి వసతి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దీన్ దయాల్ జి ఫౌండేషన్ ద్వారా ముల్కల ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు7000 రూపాయలు ఆర్థిక సాయం...



భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారం వచ్చిన సందర్భంగా సేవ కార్యక్రమంలో భాగంగా హన్మాన్ వాడ బీజేపీ కమిటీ తరపున ముల్కల ఎల్లమ్మ పరమపదించారు తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి హన్మాన్ వాడ బిజెపి కమిటీ తరపున మరియు దీన్ దయాల్ జి ఫౌండేషన్ తరపున 7000 రూపాయలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వేడి కోటేష్ నరాల మహేష్ తోటకూర శివ గౌటి రాజేష్ కంచనపల్లి కుమార్ వేముల శంకర్ తోటకూర మల్లేష్ పబ్బసాయి బెజ్జబోయిన నరసింహ ఇట్టబోయిన గణేష్ రాగుల సందీప్ గౌలికర్ సాగర్ రాగుల వెంకటేశ్ కౌశిక్ ఎర్ర అయోధ్య %జూ%. వేణు (నిమ్మకాయల) యాట వెంకటేష్ కుక్క దువ్వ శేఖర్ నరాల మల్లేష్ కీర్తి సుజన్ ,కొల్లిపాక బాలరాజ్ పత్తి వినోద్ అన్న బోడ స్వామి కుశంగల రవి మేడబోయిన సాయి కొలిపాక మహేష్ ఇండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు ..




## ఉచితంగా మందులు పంపిణీ....



భువనగిరి పట్టణం హనుమాన్ వాడ ఏడవ వార్డు లొ భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యాట వెంకటేష్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి మేడి కోటేష్, గౌటి రాజేష్, వేముల శంకర్, నరాల మహేష్, కానుకూర్తి నవీన్, ఎర్ర అయోధ్య, నిమ్మకాయల వేణు, గోపి, బోడ స్వామి, సృజన, కొలిపాక బాలు, మరియు బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్

భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు విచ్చేశారు. జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేయాలని అన్ని దేవాలయాల్లో సత్సంగాలు నిర్వహించాలని, దేవాలయం కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హిందూ సమాజం 1000 ఏళ్లుగా దాడులను ఎదుర్కొంటూ అజేయంగా నిలుస్తుంది అంటే దైవం మనకు అండగా ఉంది అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలని బజరంగ్దళ్ నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్, సహకార్యదర్శిగా భువనగిరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా



సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ మరియు బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్, జిల్లా సహ గోరక్ష ప్రముఖ్ గా కూర వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగా దూశెట్టి పవన్, బజరంగ్దళ్ భువనగిరి నగర సంయోజక్ గా జడల అక్షయ్, సహసంయోజక్ గా విక్రమ్, దుర్గా వాహిని భువనగిరి నగర సంయోజకగా కోల ప్రణీత లను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర



సహ సంయోజక్ సిద్ది శ్రీవాణి, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, సహకారదర్శి గరిశ శేఖర్, బురుగు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ పెదగాని శ్రీనివాస్, అర్చక పురోహిత ప్రముఖ్ ఆకుల అనిల్, విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్, విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, మాతృ శక్తి జిల్లా సంయోజక బొక్క అరుణ, జ్యోతి, వైజయంతి, బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి, గోరక్ష ప్రముఖ్ నమిలి నవీన్, విశ్వహిందూ పరిషత్ భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, భువనగిరి ప్రఖండ పూర్తి సమయ కార్యకర్త పూస శ్రీనివాస్, పోత్నాక్ హేతిష్, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామంలో కోతుల బెడద కోసం గొరిల్లా వేషాధారణ...




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడంతో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వినూత్న ఆలోచనతో గొరిల్లా వేషధారణకు సంబంధించిన డ్రెస్ ను అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గ్రామంలోని ఇండ్లలో గాని పళ్ళతోటల్లో రైతులకు ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని దానికోసం కోతుల బెడద రాకుంట చేయడానికి గొరిల్లా వేషధారణ కోతుల బెడద లేకుండా చేశారు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు లాతొ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు గ్రామ యువత మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ హౌసింగ్ పథకం

**వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శుభారంభం**
**కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు ఆద్వర్యంలో**



ఎల్కతుర్తి మండల పరిధిలోని వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల ముందు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీ ధర్‌రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గు పోసారు. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీ ధర్‌రావు మాట్లాడుతూ..గ్రామంలో మొదటి విడతలో ఎక్కువభాగం ఇళ్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు మంజూరు చేస్తాం. ఈ అవకాశాన్ని అందరు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాధవరావు, మొగిలి, లబ్ధి దారులు మండలరాజు, బండ మౌనిక, శ్రీకాంత్, గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం..

మహబూబాబాద్ పట్టణ శివారులోని నర్సంపేట బైపాస్ రోడ్ లో గల స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో 14 నవంబర్ పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ కె చంద్రమౌళి ప్రధానోపాధ్యాయులు దాసరి మధు పూలమాలలతో సత్కరించి , జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి, సభను ఉద్దేశించి మాట్లాడుతూ కె చంద్రమౌళి కరస్పాండెంట్ బాలల దినోత్సవం విద్యార్థి దశలో ఎంతో కీలకమైనదని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేసిన కృషికి ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ యొక్క బాలా దినోత్సవాన్ని దేశమంతా ఘనంగా జరుపుకుంటారని, నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, వారిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని అందుకే పిల్లలకి సరైనటువంటి ప్రాధాన్యతను ఇస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నేటి బాలలే




రేపటి పౌరులు వారి చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని మరొకసారి నెహ్రూ మాటలను గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మది మాట్లాడుతూ పిల్లలకు స్వేచ్ఛ తో పాటు సరియైన బాధ్యతను ఈ సమయంలో నైతిక విలువలను జోడించినప్పుడు మాత్రమే దేశ భవిష్యత్తు అందంగా తయారవుతుందని అందుకోసం ప్రతి యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి తరగతి నాలుగు గోడల మధ్య విద్యార్థుల యొక్క భవిష్యత్తుని తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నారని.. స్వస్తిక్ స్కూల్ యొక్క ప్రతి ఒక్క విద్యార్థిని వారి భవిష్యత్తు నిర్మాణం కోసం నిరంతరం శ్రమిస్తారని అందుకోసం పిల్లలు ఉపాధ్యాయుల యొక్క మార్గదర్శకత్వంలో పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు కోసం వారి భవిష్యత్తు కోసం ఏ విధంగా కష్టపడతారో తెలుసుకొని తదనుగుణంగా పిల్లలు తమ కార్యాచరణను భవిష్యత్తు నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరు ఉపయోగపడాలని అభిలాషించారు. అనంతరం గతంలో జరిగిన పరీక్షలకు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గేయాలతో, నృత్యం లతో ఆడి పాడి అలరించారు. పాఠశాల వాతావరణమంతా పండగ వాతావరణం లాగా మారి ఆనందోత్సాహాల మధ్య కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె చంద్రమౌళి గారు, ప్రధానోపాధ్యాయులు దాసరి మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# కల్వకుర్తి బీసీ (బాలురు) గురుకులాలో దారుణం

**- ఆట స్థలంలో తల పగిలిన విద్యార్థి**
**- 4 కుట్లతో విద్యార్థి తలకు కుట్లు**
**- రెండు రోజుల క్రితం విద్యార్థులు నవ్వారు అంటూ చితకబాదిన టీచర్**





బిసి గురుకుల (బాలురు) పాఠశాలలో విద్యార్థి తల పగిలిన సంఘటన నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. ఈ విషయం పై బిసి సంఘ నాయకుడు మణికంఠ స్పందించి శనివారం పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న విద్యార్థి తల్లిదండ్రులను విషయం అడిగి తెలుసుకున్నాడు. విషయం పై ఆరా తీయగా టీచర్లు అందరూ నాకేం తెలియదు అంటూ బుకాయించడంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఫోన్ లో మాట్లాడి నిర్లక్ష్యంగా ఉన్న టీచర్లను సస్పెండ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వంటశాలను పరిశీలించి నాణ్యత లేని సన్న బియ్యం విద్యార్థులకు ఎలా వండి పెడతారని మండిపడ్డాడు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన బేతోలు గ్రామ ప్రజలు

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అమృత్ 2.0 మంచినీటి పథకం పేరుతో మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డుకు సంబంధించిన సీసీ రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వుతున్న కాంట్రాక్ట్ దుర్వినియోగం పై విచారణ గురించి.

మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా మంచి నీటి శాశ్వత పరిష్కారం కోసం 2500 వేల మీటర్స్ తో 30 లక్షల రూపాయల అంచనా తో ప్రతి ఇంటింటికి నల్లతో పాటు 24/7 వాటర్ సప్లై చేసే పథకం ద్వారా పైలెట్ ప్రాజెక్టు కింద బేతోలు గ్రామంలో పైప్ లైన్ పనులు ప్రారంభించి సుమారు నాలుగు నెలల నుండి జరుగుతున్నవి. పైప్ లైన్ పనులు కొరకు జెసిబి ద్వారా గుంతలు తొవ్విస్తున్న కాంట్రాక్ట్ ఇష్ట రాజ్యాంగ సీసీ రోడ్లను తొలగించుకుంటూ



రోడ్లను డ్యామేజ్ చేస్తు గ్రామంలో నల్ల నీరు వచ్చే పైపులు లైన్ పగలగొట్టి ప్రజలకు ఇబ్బందులు ఇబ్బందులు కల్పిస్తున్న కూడా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టుకు సహకరిస్తున్నారు . అధికారులు అలాగే పైప్ లైన్ ను తన ఇష్టం వచ్చినట్టు తోవ్వుతున్నాడు . నాణ్యత జరగడం లేదు ఇష్ట రాజ్యాంగ కాంట్రాక్టు అమృత్ 2.0 పథకం పైప్ లైన్ పనులు నాలుగు నెలల నుండి పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నాడు సదరు కాంట్రాక్టర్ ప్రజల ప్రాపర్టీ ని ధ్వంసం చేసి రోడ్లను డ్యామేజ్ చేస్తున్న తనపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని అమృత్ 2.0 పథకం పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు సహకరించాలని కోరుచున్నాము .

**బేతోల్ గ్రామ ప్రజలు**

గద్దపాటి సంతోష్. షేక్ ఖాదర్ బాబా. పాల్వాయి సుధాకర్. ఏర్పుల రాజు. ఆదిముల్ల హుస్సేన్ గద్దపాటి వేణు కుమార్. జినుక ఎల్లయ్య. షేక్ జావిద్. సుధన బోయిన వెంకన్న. షేక్ ఆఫ్రిద్. గుండెపలి నవీన్. ఏర్పుల ప్రశాంత్.

# టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ జిల్లా**



ప్రధాన కార్యదర్శి



బత్తుల శ్రీనివాస్ అధ్యక్షులు

ఈరోజు గంగారం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా భానాథ్ ఇరులాల్ ఉపాధ్యక్షులు చుంచా శ్రీనివాస్ వట్టం అనూష కోశాధికారి బంగారి లలితా దేవి. కార్యదర్శులు సువర్ణపాక సమ్మయ్య జి అరుణ బి సుజాత టి సుకన్య ఆడిట్ కమిటీ సభ్యులుగా వజ్జ చంద్రకళ సువర్ణపాక చిన్న జగ్గయ్య లను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాల్సిన డి ఏ లను వెంటనే ఇవ్వాలని పెండింగ్ బిల్స్ అన్నింటిని కూడా వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు మల్కం వీరస్వామి వేలుబల్లి ఎంపీపీఎస్ హెడ్మాస్టర్. ఈసం నరసింహారావులు పాల్గొన్నారు.

# అనుమతులు ఒకచోట,,మట్టి తవ్వకాలు మరోచోట,,

లావాని పట్టా భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఎమ్మార్వోకు ఫిర్యాదు,, మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించిన భీమారం మండలం ఆర్ఐ,, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 15: భీమారం మండల కేంద్రంలో మట్టి తవ్వకాల అనుమతుల పేరిట ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారని భీమారం గ్రామానికి చెందిన జలంపల్లి కిషోర్, జలంపల్లి భాస్కర్ అనే వ్యక్తులు శనివారం రోజున భీమారం తహసిల్దార్ ఎం. సదానందం కు ఫిర్యాదు చేశారు, భీమారం గ్రామానికి చెందిన జలంపెల్లి కిషోర్, జలంపల్లి భాస్కర్ లు, మాట్లాడుతూ భీమారం గ్రామ శివారులో ని చెలిమెల వాగు ప్రాంతంలో ఉన్న భూములు



అన్ని లావాని పట్టా భూములు కానీ, భీమారం శివారు సర్వేనెంబర్ 126,181, పట్టా భూముల నుండి మట్టి త్రవ్వకాలు చేపడతామని కొందరు వ్యక్తులు మైనింగ్ అధికారుల నుండి పర్మిషన్ తీసుకుని, సర్వేనెంబర్ 133(లావాని పట్టా) నుండి జెసిబిల ద్వారా మట్టిని తవ్వి రాత్రి వేళలో లారీలలో తరలిస్తున్నారని కాబట్టి ప్రభుత్వాధికారులు స్పందించి చర్యలు




తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు, భీమారం మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్ రజిత ను అక్రమ మట్టి తవ్వకాలపై అడగగా క్షేత్రస్థాయిలో మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చిన చోట కాకుండా వేరే కాడ తవ్వకాలు చేపట్టడంతో జిల్లా మైనింగ్ అధికారులకు సమాచారం అందించనున్నట్లు, తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోబడతాయని అన్నారు

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 16 2025

# బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

- రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ధర్మ యుద్ధం చేస్తున్నాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతో స్థానిక ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ ను బీసీలు ఎప్పటికి నమ్మరు
- బీసీ ధర్మ పోరాట దీక్షలతో కేంద్రం దిగి రావాలి
- డిసెంబర్ మొదటి ఒకటి నుండి జరిగే పార్లమెంట్ వేదికగా కేంద్రంపై రాష్ట్రం పోరాడాలి
- పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యచరణ ప్రకటించాలి
- బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీతో కొట్లాడుతారో, బీసీలకు దోషులుగా నిలబడతారో కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చుకోవాలి
- బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు
- బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలు వెళితే బీసీలు రాష్ట్రంలో అగ్గి రాజేస్తం
- కేయూ లో జరిగిన బీసీల ధర్మ పోరాట ముగింపు దీక్ష లో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడానికి డిసెంబర్ 1వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలని, ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంటు సమావేశాలను స్తంభింపచేయాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలోని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న బీసీల ధర్మ పోరాట దీక్షల ముగింపుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నబీసీ దీక్షలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు పై చర్చకు పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని, లేదంటే డిసెంబర్ మొదటి వారంలో వేలాదిమందితో పార్లమెంటును దిగ్బంధం చేస్తామని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంగా కష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పడాని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిసెంబరు ఒకటవ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్ష%శీ%తో వెళ్లాలనీ పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యచరణ ప్రకటించాలనీ ఆయన డిమాండ్ చేశారు



కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచడానికి ఢిల్లీ వేదికగా పోరాడాలని రాష్ట్రానికి అయన సూచించారు. కేంద్రంపై పోరాడకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే బీసీలకు కాంగ్రెస్ దోషిగా



మిగులుతుందన్నారు,బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలు వెళితే బీసీలు రాష్ట్రంలో అగ్గి రాజేస్తారనీ, సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల వలె బీసీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దండెత్తరని హెచ్చరించారు

ఢిల్లీ తో కాంగ్రెస్ పోరాడితే దేశంలోని బీసీల అండ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయకుండా తప్పించుకుంటున్న బిజెపిని బీసీల దోషిగా చేసే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు.బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్నప్పటికీ బీసీల డిమాండ్లను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమన్నారు, బిజెపికి బీసీల పై చిత్తశుద్ధి ఉంటే డిసెంబరు లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు

బిజెపి గత ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి ప్రతిపక్ష నాయకుడు కూడా బిసిని చేయలేదని బీసీ కులగలను బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నందునే నిన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలు బిజెపికి డిపాజిట్ రాకుండా చేశారని, బీసీ వైఖరితో బిజెపి ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎన్నికలే పునరావృత్తం అవుతాయని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లపై బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి బీసీ జేఏసీ ఇప్పటికే గత సెప్టెంబర్ 18న రాష్ట్ర బంద్ నిర్వహించామని, నవంబర్ 6 పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన దీక్షలు చేపట్టామని, మొన్న 13న తెలంగాణలోని 33 జిల్లాలు 119 నియోజకవర్గాలు అన్ని మండల కేంద్రాల్లో వేలాదిమంది రోడ్ల మీదకు వచ్చి ధర్మదీక్షలో చేశామని, రేపు రన్ ఫర్ సోషలిసిస్ పేరుతో ర్యాలీలు తీస్తామని, డిసెంబర్లో గల్లి నుండి ఢిల్లీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని ఆయన తెలిపారు

బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం పల్లె నుండి పట్నం దాకా బీసీలు పోరాడుతారని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదనీ, గల్లీలో తెలంగాణ ఉద్యమ తరహాలో, ఢిల్లీలో రైతు ఉద్యమ తరాలు బీసీ ఉద్యమించి విజయం సాధించాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కేయూ బీసీల ధర్మ పోరాట దీక్ష ముగింపు సందర్భంగా బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ జేఏసీ నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, డా. చిర్ర రాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్, భీమగాని యాదగిరి, మాదం పద్మజ దేవి, తమ్మేలా శోభరాణి, వేముల మహేందర్, డ్యాగాల శ్రీనివాస్, అజయ్ సింగ్,అన్వేష్ , రాజశేఖర్, కాగితపు నాగరాజు, అనిల్, సుమన్ రాజ్, నితిన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అడువుల విశిష్టత తెలిపే అరణ్యకము బుక్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

» ప్రకృతి పరిరక్షణకి అందరు పాటుపడాలని మంత్రి సురేఖ పిలుపు

» ఆవిష్కరణలో పాల్గొన్న ఫారెస్టు ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

ప్రకృతి పరిరక్షణకి అందరు పాటుపడాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో అడువుల విశిష్టతను తెలిపే అరణ్యకము పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి సురేఖ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఫారెస్టు డిపార్టుమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, అటవీ శాఖ ఉన్నతాధికారులు అడిషనల్ పీసీసీఎఫ్ సునీత భగవత్, సోషల్ ఫారెస్టు బాధ్యులు రామలింగం, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ బీమానాయక్ తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... రాష్ట్రంలో అడవులు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ... మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, దీనివల్ల ప్రజలు



చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా ఏదైనా చేయాలని, పుస్తకం రాసి తన చుట్టూ వాళ్ళకు అవగాహన కల్పించాలని కృష్ణరావు చూశారన్నారు. చెట్ల పెంపకంతోనే భూ తాపాన్ని తగ్గించవచ్చనే ఉద్దేశంతో ఈ పుస్తకం రాశారని అన్నారు. పచ్చని అడవులు ఉంటేనే పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కలకాలం పచ్చగా, ఆనందంగా జీవిస్తారని చెప్పారు. అందుకు కృషి చేసిన కృష్ణరావును మంత్రి సురేఖ అభినందించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత చేకూరి కృష్ణారావు కెనడా నుంచి ఆన్‌లైన్ ద్వారా ఈ పుస్తకావిష్కరణలోపాల్గొన్నారు. అయితే, ఈ పుస్తక రచనలో పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ కూడా పాలు పంచుకున్నారని రచయిత చెప్పారు. పుస్తకం ప్రింట్ అయ్యేవరకు ఆమె తనకు చాలా విధాల సహాయం అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను కూడా ఫారెస్టు డిపార్టుమెంటులో ఉమ్మడి రాష్ట్రంలో



అపాయింట్ అయ్యి, చాలా ఏండ్లు సేవలు అందించినట్టు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కెనడా ప్రభుత్వంలో సేవలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ పుస్తకం ద్వారా వాతావరణ సవాళ్ళు – హరిత మార్గాలు ప్రధానంగా చర్చించినట్టు వివరించారు. భవిష్యత్‌లో భూమి ఎంత వేడిగా ఉంటుందో తెలుసా? క్లైమేట్ జస్టిస్, సహజ వనరుల కొరతకు కారణం, జీవ వైవిధ్య సంరక్షణ, ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, సాంకేతిక ఇటీవలి పోకడలు, సామాజిక మాధ్యమాలలో ప్రకృతి కథలు తదితర అంశాలపై తాను ఈ పుస్తకంలో పూర్తి వివరాలు ఇచ్చినట్టు వెల్లడించారు. కాగా, రచయిత కృష్ణారావు, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ ప్రయత్నాలను మంత్రి సురేఖ ప్రత్యేకంగా అభినందించారు.

## కేటీఆర్ అధికారం కోల్పోయినా.. అహంకారం పోలేదు!

» వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

కేటీఆర్ కు ప్రజలు ఎన్నికలలో కర్రు కాల్చి వాతపెట్టిన, అధికారం కోల్పోయినా అహంకారం పోలేదని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ.. కేటీఆర్ అహంభావంతో మాట్లాడటం సరికాదని, దేశానికే ఆదర్శవంతమైన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ,



ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి పథకం, రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి పథకాలు కేటీఆర్ కళ్ళకు కనిపించడం లేదా అని విమర్శించారు. ఉద్యమం చేసిన పార్టీ అని, ప్రజలు రెండు సార్లు అధికారం ఇస్తే కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ పైన పడి దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని....ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ముందుగా తన చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇంట్లో కుటుంబ సభ్యులనే ఒప్పించలేని స్థితిలో కేటీఆర్ ఉన్నాడని అన్నారు. కేటీఆర్ ముందు నీ ఇంటి వ్యవహారం చక్కదిద్దుకోని ఆ తర్వాత ఇతరులను విమర్శించాలని సలహా ఇచ్చారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిస్తే కేటీఆర్ ఓర్చుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే అంత అలుసా.. అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై విచారణ జరుగుతోందని, త్వరలోనే అందరి లెక్కలు తేల్చుతామని హెచ్చరించారు. కేసీఆర్ ఫ్యామిలీ దొంగ జిమ్మిక్కులను ప్రజలంతా గమనిస్తున్నారని దుయ్యబట్టారు.

## చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి

» హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో చెరువులు, కుంటల గుర్తింపుపై అధికారులతో సమావేశం

» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్ )ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర



కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు, సాగు నీటి పారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగు నీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 18న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా

**తెలుగు వెలుగుహనుమకొండ, నవంబర్ 15**

పోలో ఫార్మసీ హనుమకొండ కంపనీలో 18.11.2025 లో (10) ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. అభ్యర్థుల వయస్సు 18 నుండి 26 సం. గల నిరుద్యోగ యువకులకు మాత్రమే అర్హులని, ఆసక్తిగల నిరుద్యోగ యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాది కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ ములుగు రోడ్ నందు ఈనెల 18న ఉదయం 10.30 జరిగే జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి యం మల్లయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు నెం. 7893394393 లో సంప్రదించాలని వారు కోరారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి-శ్రీధర్ రావు దంపతుల కూతురి వివాహ వేడుకల్లో బీసీ జేఏసీ నేతలు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి–శ్రీధర్ రావు దంపతుల కుమార్తె వివాహ వేడుకలు హన్మకొండ హంటర్ రోడ్ లోని పీజీఆర్ గార్డెన్ లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు కేయూ పాలకమండలి సభ్యులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, మహాత్మ



జ్యోతిరావు పూలే సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ జేఏసీ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో..ఏడడుగుల అనుబంధంతో ఏకమైన ఈ నూతన జంట కలకాలం నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో సుఖంగా జీవించాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో.. దగ్ధమైన చెర్రీ బేకరీ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటిన గంగారపు

» చెర్రీ బేకరీ బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేత

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 15**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి రోడ్డు క్రాస్ దగ్గర శుక్రవారం రాత్రి చెర్రీ బేకరీలో ప్రమాదవశాత్తు(షార్ట్ సర్క్యూట్) తో జరిగిన సంఘటనలో చెర్రీ బేకరీ షాప్ పూర్తిగా దగ్ధమైంది. ఈ బేకరీ మా జీవనాధారమని, ఈ దుర్ఘటనలో బేకరీ షాప్ మొత్తం కాలిపోయిందని, ఇప్పుడు ఏం చేయాలో తోచడం లేదని బేకరీ బాధ్యులు చంద్రమౌళి చమర్చిన కళ్ళతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శనివారం చెర్రీ బేకరీ షాప్



కు చేరుకొని, ఎలా కాలింది, ఎంత నష్టం జరిగింది, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన వంతుగా రూ. బేకరీ షాప్ బాధ్యులు చంద్రమౌళికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన సాయం అందే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456